సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
ఆదివారం । 8 । జనవరి । 2023



5,624 క్యూసెక్కుల వరద

సోమశిల: జలాశయంలో శనివారానికి 71.997 టీఎంసీలు ఉన్నాయి. 5,624 క్యూసెక్కుల వరద వస్తోంది. పెన్నార్‌డెల్టాకు 2,520, ఉత్తర కాలువకు 550, దక్షిణకాలువకు 300, కండలేరుకు 1100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.57,710
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,155
3 శాతం జీఎస్టీతో	రూ.5,310
సవర (8 గ్రా)	రూ.42,480

గరిష్టం/కనిష్టం 27.0 /22.8

వాతావరణం

జిల్లాలో ఆదివారం ఆకాశం మేఘావృతంగా ఉంటుంది. అక్కడక్కడా చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. గాలిలో తేమ 90 శాతం ఉంది.

న్యూస్‌రీల్

నేడు సినీనటుడు అలీ రాక

- 'కళ' 10వ వార్షికోత్సవ వేడుకలు



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నెల్లూరు (బారకాసు): ప్రముఖ సినీ నటుడు, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడు అలీ ఆదివారం నెల్లూరు రానున్నట్లు సీనియర్ పాత్రికేయుడు డాక్టర్ మహ్మద్‌రఫీ తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ కేంద్రంగా అంతర్జాతీయంగా కళా రంగానికి సేవలందిస్తున్న 'కళ' 10వ వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా అలీ పాల్గొంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ భాషా సృజనాత్మక సమితి, కలియిక ఫౌండేషన్, కళ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగే ఈ వేడుకల్లో సమాజ సేవకుడు, 5 వేల వివాహాలు చేయించిన డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డిని సింహపురి సేవా సార్వభౌమ బిరుదుతో సత్కరించనున్నట్లు తెలిపారు. డాక్టర్ కొండూరుహరినారాయణరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లోగో ఆవిష్కరిస్తారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన 30 మంది సురభి కళాకారులు ఘంటసాల నాటకం ప్రదర్శిస్తారన్నారు. ప్రముఖ నర్తకి రోహిణి కందాల, మిమిక్రీ స్టార్ రమేష్ తమ ప్రదర్శనలు ప్రదర్శిస్తారని వివరించారు. వేడుకలకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డాక్టర్ కొండూరు హరినారాయణరెడ్డి, అమానుల్లాఖాన్, దగ్గుపాటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి సంక్రాంతి సెలవులు

నెల్లూరు (టౌన్): జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలకు ఈ నెల 12 నుంచి 18వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించినట్లు ఇన్‌చార్జి డీఈఓ సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 19న పాఠశాలలను పునః ప్రారంభించాలన్నారు. జిల్లాలోని డిప్యూటీ డీఈఓలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు సెలవులపై విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. సెలవుల్లో ఎలాంటి తరగతులు నిర్వహించకూడదన్నారు.

9 వరకు పింఛన్ వారోత్సవాలు

- 97.77 శాతం పింఛన్ల పంపిణీ



రేబాలలో దివ్యాంగుడు శామ్యూల్‌కు పింఛన్ అందజేస్తున్న వలంటీర్

నెల్లూరు (పొగతోట): వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలను ఈ నెల 9వ తేదీ వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం జిల్లా వ్యాప్తంగా 97.77 శాతం మందికి వైఎస్సార్ పింఛన్ కానుకను పంపిణీ చేశారు. 3,14,237 మందికి కానుక నగదు పంపిణీ చేయాల్సి ఉండగా 3,07,236 మంది లబ్ధిదారులకు అందజేశారు.

రేపు వెంకయ్యనాయుడు జిల్లాకు రాక

నెల్లూరు(అర్బన్): భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు సోమవారం జిల్లాకు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం గూడూరు రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 12.50 గంటలకు వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుంటారు. రాత్రికి అక్కడే బస చేస్తారు. 10 నుంచి 14వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు స్వర్ణభారత్ ట్రస్ట్‌లోనే ఉంటూ సంక్రాంతి పండగ సంబరాల్లో పాల్గొంటారు. అనంతరం చెన్నై బయలుదేరి వెళ్తారు.

మత్తు వలలో బాల్యం



చిత్తవుతున్న విద్యార్థుల జీవితాలు

చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించాల్సిన భావిపౌరులు పక్కదారి పడుతున్నారు. బడికెళ్లే వయసులో బాల్యం మత్తులో తూగుతోంది. పసిప్రాయంలోనే విద్యార్థులు మత్తు మగతను ఆస్వాదిస్తున్నారు. మత్తుకు కాదేది కనర్హం అన్నట్లు ట్యూబ్‌లకు పంక్చర్లు వేసే సొల్యూషన్ నుంచి వైట్‌నర్లు, కాఫ్ సిరప్‌లు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు క్రమేపి అలవాటుపడుతున్నారు. ఇంట్లో తల్లిదండ్రులు, బడిలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు పెడదారి పడుతున్నారు.

- పంక్చర్ వేసే సొల్యూషన్‌కు బానిసలవుతున్న విద్యార్థులు
- ఓ విద్యార్థి ప్రవర్తనలో మార్పు రావడంతో పసిగట్టిన తల్లి
- తల్లిదండ్రుల ఫిర్యాదుతో హెచ్‌ఎం, పోలీసులు కౌన్సెలింగ్





విచారణ అనంతరం సొల్యూషన్‌ను చూపిస్తున్న సీఐ వెంకట్రావు, సైకిల్, బైక్ ట్యూబ్‌లకు పంక్చర్లకు వినియోగించే సొల్యూషన్

కందుకూరు రూరల్: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారు. శనివారం ప్రచార మాధ్యమాల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్న పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులు గంజాయి తాగుతున్నారని ప్రసారమైంది. దీంతో సీఐ వెంకట్రావు పాఠశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. కొందరు విద్యార్థులను విచారించగా నవంబర్‌లో సైకిల్, బైక్ ట్యూబ్‌లకు పంక్చర్లు వేసుకునే సొల్యూషన్ పీల్చినట్లు చెప్పారు. క్రీడా మైదానంలోని పాత భవనంలోకి వెళ్లి దాన్ని పీల్చినట్లు గుర్తించారు. దీనిపై సీఐ మాట్లాడుతూ ట్యూబ్‌లకు పంక్చర్లుకు వినియోగించే సొల్యూషన్‌ను మాత్రమే విద్యార్థులు పీల్చారని, గంజాయి వంటివి లేవన్నారు. రూ.20లకే సొల్యూషన్ రావడంతో దాన్ని కొనుగోలు చేసి పీల్చుతున్నట్లు గుర్తించామన్నారు. దీనిపై విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఏదీ?

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తున్నారు. మెరుగైన సమాజాన్ని స్థాపించాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా చదువులకు శ్రీకారం చుట్టారు. ఓ వైపు ప్రభుత్వ విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంతోపాటు విద్యాకానుకలను అందిస్తున్నారు. అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తూ ప్రభుత్వ రంగ విద్యను ప్రోత్సహిస్తున్నారు. పాడుబడిన బడులను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తున్నారు. అయితే కొందరు ఉపాధ్యాయులు బాధ్యతారాహిత్యంగా పని చేస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తన ఎలా ఉంది, పాఠశాలకు వచ్చాక వారేం చేస్తున్నారో పర్యవేక్షించకపోవడంతో విద్యార్థులు మత్తు వలలో చిక్కుకుంటున్నారు. ఇంటి వద్ద పిల్లల ప్రవర్తనను కూడా తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపిస్తోంది. ఓ విద్యార్థి తల్లి తన కుమారుడి ప్రవర్తనను పసిగట్టడంతో ఈ విషయం వెలుగు చూసింది. తల్లిదండ్రులు చెప్పే వరకు, ప్రసారమాధ్యమాల్లో వచ్చే వరకు ఉపాధ్యాయులు గుర్తించకపోవడం విచారకరం.

విద్యార్థులకు పోలీసుల కౌన్సెలింగ్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మత్తుకు బానిసలవుతున్న విషయం వెలుగుచూడడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పాఠశాలకు విచారణ చేపట్టి మత్తుకు అలవాటుపడిన కొందరితో పాటు మిగతా విద్యార్థులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. భావిభారత భవిష్యత్ మీ చేతుల్లోనే ఉందని, మత్తుకు అలవాటు పడవద్దని, ఎవరైనా మీ స్నేహితులు గంజాయి, సిగరెట్లు, వైట్‌నర్, కాఫ్ సిరప్, సొల్యూషన్ వంటి వాటికి వినియోగించవద్దని విద్యార్థులకు సూచించారు. పిల్లలు సొల్యూషన్ కోసం వస్తే విక్రయించవద్దని షాపుల యాజమానులను హెచ్చరిస్తున్నామన్నారు. దీనిపై హెచ్‌ఎం మాట్లాడుతూ గత నెలలో విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా విచారించామని, సెలవు రోజుల్లో జరిగినట్లు గుర్తించామన్నారు. దీనిపై తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు. పాఠశాల వదిలిన తర్వాత ఇంటికి వస్తున్నారా లేదా ఎక్కడికి వెళ్తున్నాడు వారి ప్రవర్తన ఎలా ఉందో తల్లిదండ్రులు కూడా గమనించాలని సూచించారు.

యాసిడ్ దాడి బాధితురాలికి ప్రభుత్వం అండ

- రూ.35 లక్షలు మంజూరు
- ఇప్పటికే వైద్యానికి రూ. 20 లక్షలు చెల్లింపు
- తాజాగా రూ.10 లక్షల చెక్కు అందజేత



బాలిక మేఘన తండ్రికి రూ.10 లక్షల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న మంత్రి కాకాణి

వెంకటాచలం: యాసిడ్ దాడిలో గాయపడిన బాలిక మేఘన వైద్య అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచిందని, ఆమెకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.35 లక్షలు మంజూరు చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. వెంకటాచలం మండలం చెముడుగుంట పంచాయతీ నక్కలకాలనీకి చెందిన బాలిక మేఘనపై గతేడాది సెప్టెంబరు 5న వరుసకు మేనమామ అయిన నాగరాజు ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాసిడ్ దాడికి పాల్పడిన విషయం విదితమే. రూ.10 లక్షలు మంజూరు పత్రాన్ని శనివారం అమరావతి సచివాలయంలోని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చాంబర్‌లో బాలిక తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ యాసిడ్ దాడిలో తీవ్రంగా గాయపడిన మేఘనకు మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో హాస్పిటల్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.20 లక్షలు మంజూరు చేయించామన్నారు. తాజాగా మరో రూ.10 లక్షలతో పాటు కుటుంబ అవసరాల కోసం మరో రూ.5 లక్షలు మొత్తం కలిపి బాలిక కుటుంబానికి రూ.35 లక్షలు మంజూరు చేయించామని మంత్రి కాకాణి వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. మేఘన వైద్యానికి రూ.35 లక్షలు మంజూరు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బాలిక కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

అట్రాసిటీ చట్టాన్ని పక్కాగా అమలు చేయాలి

- కలెక్టర్ చక్రధర్‌బాబు



మాట్లాడుతున్న కలెక్టర్ తదితరులు

నెల్లూరు (అర్బన్): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పక్కాగా ఎలాంటి లోపాలు లేకుండా అమలు చేయాలని కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, కేసుల పరిష్కారంపై ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి, ఎస్పీ విజయరావుతో కలిసి శనివారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ల వారీగా నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై చర్చించారు. జిల్లా జనాభాలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్నారన్నారు. వీరికి రాజ్యాంగ పరంగా కల్పించిన హక్కులు, బాధ్యతలు పరిరక్షించాలని ఆదేశించారు. జిల్లాలో నవరత్నాల్లో భాగంగా సచివాలయ, వలంటీర వ్యవస్థ ద్వారా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారంలో రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కుల ధ్రువీకరణ పత్రాలు జాప్యం చేయకుండా ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అట్రాసిటీ కేసులు నమోదైన బాధితులకు సత్వరమే నష్ట పరిహారాన్ని చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలకు రోడ్లు, తాగునీటి సమస్య, నివేశన స్థలాల పంపిణీ, ఇల్లు మంజూరు తదితర సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక దఫా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి కేసుల నమోదు, పరిష్కారం గురించి చర్చించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన కలిగే విధంగా బ్యానర్లు, వాల్‌పోస్టర్లు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో డీఆర్వో వెంకటనారాయణమ్మ, సోషల్ వెల్ఫేర్ డీడీ వెంకటయ్య, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్డీఓలు మలోల, శీనానాయక్, కరుణకుమారి, కమిటీ సభ్యులు రఘు, శేషం సుదర్శనం, సుబ్బరాయుడు, కేసీ పెంచలయ్య, ప్రసన్న గణపతి, ఖాజారసూల్, సురేంద్రరెడ్డి, సాయిప్రసాద్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ

- డీఆర్వో వెంకటనారాయణమ్మ



మాట్లాడుతున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

నెల్లూరు(అర్బన్): పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను పరిశీలించి అభ్యంతరాలుంటే తెలియజేయాలని డీఆర్వో వెంకటనారాయణమ్మ వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. నూతన ఓటర్లతో ప్రచురించిన జాబితాపై తమ అభిప్రాయాలు తెలిపేందుకు కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం నెల్లూరులోని కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీలతో డీఆర్వో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 30వ తేదీన ప్రచురించిన జాబితా ప్రకారం జిల్లాలో 1,03,969 మంది పట్టభద్రుల ఓటర్లు, 7,713 మంది ఉపాధ్యాయ ఓటర్లు నమోదయ్యారన్నారు. వీటిలో అభ్యంతరాలుంటే ఫారం–7లో, చేర్పులు, మార్పులుంటే ఫారం–8లో అందజేయాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి 76, ఉపాధ్యాయుల నియోజకవర్గానికి 36 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎన్నికల సమయంలో అవసరాన్ని బట్టి అనుబంధ పోలింగ్ కేంద్రాలను పెడతామన్నారు.

అర్హులకు చేరే అవకాశం

ఎవరైనా అర్హులు ఓటరుగా చేరాలనుకుంటే పట్టభద్రులకు సంబంధించి తమ పేరును ఫారం –18లో, ఉపాధ్యాయులైతే ఫారం–19లోను దరఖాస్తు చేసుకోవాలని డీఆర్వో సూచించారు. నామినేషన్లు దాఖలు చేసే చివరి తేదీకి పదిరోజుల ముందు వరకు దరఖాస్తులను తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు విస్తృతంగా ఓటర్లుగా నమోదయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో ఈఆర్వోలు నగర కమిషనర్ డి.హరిత, ఆర్డీఓలు మలోల, శీనానాయక్, కరుణకుమారి, వైఎస్సార్‌సీపీ ప్రతినిధి మురళీధర్‌రెడ్డి, టీడీపీ ప్రతినిధి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, సీపీఎం ప్రతినిధి మావిళ్లపల్లి మోహన్‌రావు, సీపీఐ ప్రతినిధి సిరాజ్, బీజేపీ ప్రతినిధి కాశేశ్వరరావు, బీఎస్పీ ప్రతినిధి రాజా, ఎన్‌సీపీ ప్రతినిధి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సభలకు అనుమతులు తప్పనిసరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రూరల్ డీఎస్పీ పి. వీరాంజనేయరెడ్డి



మాట్లాడుతున్న నగర డీఎస్పీ డి. శ్రీనివాసరెడ్డి

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

నెల్లూరు (క్రైమ్): రహదారులపై సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ఊరేగింపులు, ధర్నాలు, ర్యాలీలు నిషేధమని నెల్లూరు నగర, రూరల్ డీఎస్పీలు డి. శ్రీనివాసరెడ్డి, పి.వీరాంజనేయరెడ్డి స్పష్టం చేశారు. శనివారం వారు తమ కార్యాలయాల్లో వేర్వేరుగా విలేకరుల సమావేశం నిర్వహించి జీఓ నంబర్ 1 నిబంధనలు వెల్లడించారు. ఇటీవల కందుకూరు, గుంటూరులో రోడ్లపై నిర్వహించిన రాజకీయ సభల్లో తొక్కిసలాటలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణాల రక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం జీఓ నంబరు 1 తీసుకు వచ్చిందన్నారు. దీని ప్రకారం జాతీయ, రాష్ట్ర, మున్సిపల్, పంచాయతీ రహదారులపై రోడ్‌షోలు, సమావేశాలు, సభలు నిర్వహించరాదన్నారు. రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మతపరమైన, విద్య, వివిధ వృత్తి సంఘాల వారు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఊరేగింపులు, ర్యాలీలకు సంబంధించి అనుమతి కోసం ముందస్తుగా పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏ ప్రాంతంలో సమావేశం నిర్వహిస్తున్నారు? ఎంత మంది హాజరువుతున్నారు? పార్కింగ్ స్థలాలు, సభలకు వెళ్లే మార్గం, నిష్క్రమణ మార్గం ఇలా అన్నీ వివరాలను దరఖాస్తులో పొందుపరచాలన్నారు. దరఖాస్తులోని విషయాలను క్షుణ్ణంగా విచారించి ప్రజల రక్షణకు, జీవనానికి ఇబ్బంది లేని సందర్భాల్లో తగు నిబంధనలు విధించిన అనంతరం మాత్రమే ఎస్పీ అనుమతులు మంజూరు చేస్తారన్నారు. నెల్లూరు నగర, రూరల్ సబ్ డివిజన్ల పరిధిలోని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తదితరాలు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని, ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలకు అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో చిన్నబజారు, నవాబుపేట, సంతపేట, దర్గామిట్ట, వేదాయపాళెం, బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్లు ఎ. సురేంద్రబాబు, టీవీ సుబ్బారావు, అన్వర్‌బాషా, సీహెచ్ సీతారామయ్య, కె.నరసింహారావు, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత గేయధార



సాయికృష్ణ యాచేంద్ర సంగీత గేయధార

నెల్లూరు(బృందావనం): పురమందిరం ప్రాంగణంలోని ఏసీ హాల్‌లో శనివారం రాత్రి పద్యకళాపరిషత్ ఆధ్వర్యంలో డాక్టర్ వెలుగోటి భాస్కరసాయికృష్ణ యాచేంద్ర 402వ సంగీత గేయధార కార్యక్రమం జనరంజకంగా, మనోహరంగా సాగింది. ఎస్వీబీసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర సంగీత, సాహిత్య, గానంతో నిర్వహించిన గేయధార ఆద్యంతం వీనుల విందుగా, రసరమ్యంగా, మనోజ్ఞంగా సాగింది. ఈ సందర్భంగా తొలుత సాయికృష్ణ యాచేంద్ర ప్రసంగిస్తూ సంగీత, సాహిత్య, గాన ప్రపంచంలో వేనోళ్ల కీర్తించబడిన అన్నమయ్య, త్యాగరాజస్వామి, క్షేత్రయ్యలు మహానుభావులన్నారు. వారితో తనను పోల్చడం సరికాదన్నారు. వారి పాద రేణువుగా తాను భావిస్తానన్నారు. కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవితలను వినిపించి సభికుల హర్షధ్వానాలు అందుకున్నారు. చెన్నైకు చెందిన సాహిత్య కళాభిమాని శోభారాజా వస్తునిర్దేశాన్ని, విశ్రాంత ఆంగ్లోపన్యాసకులు వేదం సూర్యప్రకాశం ఇష్టపద ప్రయోగాన్ని, విశ్రాంత సంస్కృత ప్రాచార్యులు డాక్టర్ సూరం శ్రీనివాసులు పద నిషేధాన్ని, నవ్యాంధ్ర రచయితుల సంఘం ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ పల్లవి పూరణాన్ని, సంగీత విద్వాంసులు డీవీ సురేష్‌రావు రాగతాళ నిర్దేశాన్ని, విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు చీమకుర్తి వెంకటేశ్వరరావు మంచిముచ్చట్లు అంశాన్ని గేయధారకు అనుబంధంగా నిర్వహించారు. పద్యకళాపరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్రప్రసాద్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరిషత్ కార్యదర్శి చీమకుర్తి వెంకటేశ్వరరావు, కోశాధికారి నలుబోలు బలరామయ్యనాయుడు, కందనూరుమధు, నవ్యాంధ్ర రచయితల సంఘం సీఈఓ చిన్ని నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

- డాక్టర్ ఇంట్లో చోరీ కేసులో మరొకరిని పట్టుకున్న పోలీసులు


మాట్లాడుతున్న సురేంద్రబాబు

నెల్లూరు(క్రైమ్): నెల్లూరులో సంచలనం రేకెత్తించిన డాక్టర్ ఇంట్లో చోరీ కేసులో ప్రధాన నిందితుడిని చిన్నబజారు పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఇన్‌స్పెక్టర్ ఎ.సురేంద్రబాబు వివరాలు వెల్లడించారు. పొగతోటలోని డాక్టర్ సుధాకర్‌రావు ఇంట్లో గతేడాది సెప్టెంబర్ 11వ తేదీన గుర్తుతెలియని దుండగులు 922 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.6 లక్షల నగదు చోరీ చేశారు. సొత్తును నిందితులు పంచుకుని ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిన్నబజారు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్పీ సీహెచ్ విజయారావు పర్యవేక్షణలో నగర డీఎస్పీ డి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సురేంద్రబాబు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ పుటేజీ ఆధారంగా చోరీకి పాల్పడింది కావలి పట్టణానికి చెందిన సాలేటి వెంకటేశ్వర్లు, అతడి అనుచరులని గుర్తించారు. సాంకేతికత ఆధారంగా గాలింపు చేపట్టి సెప్టెంబర్ 29వ తేదీన నిందితుడైన మనోజ్, రిసీవర్లు వి.సుబ్బారావు, ఎస్.మనోహర్, ఎం.శ్రీను అలియాస్ పొట్టి శ్రీను, పి.కిశోర్‌ను అరెస్ట్ చేసి 238 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.3 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 9వ తేదీన కావలి పట్టణం అన్నలూరివారివీధికి చెందిన సాలేటి లక్ష్మణ్, అతడి అన్న దుర్గాప్రసాద్‌ను అరెస్ట్ చేసి 332.50 గ్రాముల బంగారు, రూ.2.50 లక్షల నగదు రికవరీ చేశారు. డిసెంబర్ 28వ తేదీన రమ్య, శ్రీనివాసులు అనే ఇద్దరిని అరెస్ట్ చేసి 138 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడైన సాలేటి వెంటేశ్వర్లును శనివారం పొర్లుకట్ట సమీపంలో అరెస్ట్ చేసి 17.10 గ్రాముల బంగారు ఆభరణాలు, మోటార్‌బైక్‌ను పట్టుకున్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు పదిమంది నిందితులను అరెస్ట్ చేసి రూ.29.02,400 విలువ చేసే 725.60 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.5.50 లక్షల నగదు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరలోనే అతడిని అరెస్ట్ చేస్తామని సురేంద్రబాబు చెప్పారు. కేసు ఛేదన, నిందితుల అరెస్ట్‌లో ప్రతిభ చూపిన ఇన్‌స్పెక్టర్, ఏఎస్సై శ్రీహరి, హెడ్‌కానిస్టేబుల్ సురేష్, నరసయ్య, నజ్మల్ హుస్సేన్, కానిస్టేబుల్స్ రాజా, శ్యామ్, వర్ధన్, మహమ్మద్‌ను డీఎస్పీ అభినందించారు.

పొలానికి వెళ్లొస్తుండగా..

- గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి


అశోక్ మృతదేహం

సంగం: పొలానికి వెళ్లి ఇంటికి తిరిగొస్తున్న ఓ వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెందిన ఘటన మండలంలోని తరుణవాయి వద్ద నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. దువ్వూరు గ్రామానికి చెందిన రేబాల సుబ్బరామిరెడ్డి, శేషమ్మ దంపతులకు రెండో సంతానం అశోక్ (44). ఇతను అవివాహితుడు. ఏఎస్‌పేట మండలం గుంపర్లపాడు వద్ద పొలం పనులు చేయిస్తున్నాడు. ఈక్రమంలో రెండురోజులకోసారి అక్కడికి వెళ్లి వస్తుంటాడు. శనివారం ఉదయం మోటార్‌బైక్‌లో పొలాల వద్దకు వెళ్లిన అతను మధ్యాహ్నం ఇంటికి బయలుదేరాడు. ఈక్రమంలో తరుణవాయి వద్ద నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై బుచ్చి నుంచి సంగం వైపునకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీకొంది. దీంతో అశోక్‌కు తలకు బలమైన గాయమైంది. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడిని బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై నాగార్జునరెడ్డి అశోక్‌ను ఢీకొన్న వాహనం కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తి మృతిచెందడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నరసింహారావు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో రాష్ట్రస్థాయి శాప్ లీగ్ కబడ్డీ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రెండురోజులపాటు జరిగే ఈ పోటీలను శాప్ బోర్డు సభ్యుడు కాలువ నరసింహారావు ప్రారంభించారు. కార్యక్రమంలో సెట్నెల్, జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సీఈఓ డి.పుల్లయ్య, చీఫ్ కోచ్ ఆర్కే ఎతిరాజ్, 16 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

- పోటీల్లో పాల్గొన్న 400 మంది క్రీడాకారులకు ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఆ అసోసియేషన్ అధ్యక్షుడు కనకట్ల రఘురామ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం కల్పించి ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ జీవీఎస్ సత్యనారాయణ, జీవీ కృష్ణయ్య, కిలారి తిరుపతినాయుడు, బాసం శేషగిరిరావు, దద్దోలు రమణయ్య గౌడ్, ఎన్.సుధాకర్ చౌదరి, గుర్రం సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య


నౌషాద్ మృతదేహం

నెల్లూరు(క్రైమ్): ఉరేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరులో శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వెంకటేశ్వరపురం మున్సిపల్ హైస్కూల్ సమీపంలో సయ్యద్ రఫీ, మున్నీ దంపతులు ఉంటున్నారు. వారి కుమారుడు నౌషాద్ (35)కు హైదరాబాద్‌కు చెందిన రషీదాతో పదకొండేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలున్నారు. నౌషాద్ టింకరింగ్ పనులు చేసేవాడు. అతను మద్యానికి బానిసయ్యాడు. 2018లో నౌషాద్, రషీదా పిల్లలతో హైదరాబాద్‌కు వెళ్లారు. అయితే నౌషాద్ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో దంపతుల నడుమ విభేదాలు వచ్చాయి. అతను నెల్లూరుకు వెళ్లిపోదామని చెప్పగా భార్య రానని తేల్చి చెప్పింది. దీంతో నౌషాద్ తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు. భగత్‌సింగ్ కాలనీకి చెందిన ఓ మహిళతో సహజీవనం చేయసాగాడు. ఐదురోజుల క్రితం వారి మధ్య విభేదాలు పొడచూపాయి. దీంతో నౌషాద్ తిరిగి తల్లిదండ్రుల వద్దకు వచ్చేశాడు. శనివారం కుటుంబసభ్యులు బయటకు వెళ్లగా తన చిన్నమ్మకు ఫోన్ చేసి 'బతకాలని లేదు.. ఆత్మహత్య చేసుకుంటున్నా.. మీరంతా జాగ్రత్తగా ఉండండి' అని చెప్పి చీరతో సీలింగ్ ఫైపునకు ఉరేసుకున్నాడు. కుటుంబసభ్యులు చూసి అతడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. తల్లి మున్నీ నవాబుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేశారు.

కావలి పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.443/2022/ఇ1 | తేది: 07-01-2023

కావలి పురపాలక సంఘము-ఇంజనీరింగ్ విభాగము-పురపాలక సంఘ జనరల్ నిధులు నుండి రూ. 331.20 లక్షలతో టెండరు నెం. 46, 47, 48 మరియు 49 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	బిడ్ స్వీకరించుటకు చివరి తేది & సమయం	ప్రైజ్ బిడ్ తెరవబడు తేది & సమయం
46 మరియు 47	13-01-2023 సా.గం.5.00ల వరకు	13-01-2023 సా. గం. 06.00లకు
47 మరియు 48	23-01-2023 సా.గం.5.00ల వరకు	23-01-2023 సా.గం.06.00ల వరకు

మిగతా వివరములు www.apeprocurement.gov.in నందు సంప్రదించవలెను.
సంప్రదించవలసిన సెల్ నెం. 9849908033

సం/- కమీషనర్, కావలి పురపాలక సంఘం

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం, నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330 | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు ఆవరణలో 17-01-2023 వ తేదీన బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమచేయబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

నెం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	నగల బరువు
		నెల్లూరు బ్రహ్మదేవం బ్రాంచ్ (13489). ఫోన్: 9440905247	
1	180001866195	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	120 గ్రా॥
2	180001866154	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	100.2 గ్రా॥
3	180001866037	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	80.6 గ్రా॥
4	180001866093	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	75.6 గ్రా॥
5	180001866226	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	62.7 గ్రా॥
6	180001866243	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	47.2 గ్రా॥
7	180001866009	పొన్నాల నందకుమార్, తండ్రి: కృష్ణా రెడ్డి, పొట్టేంపాడు, ముత్తుకూరు-524346	38.9 గ్రా॥
		నెల్లూరు అనంతసాగరం బ్రాంచ్ (13487). ఫోన్: 9440905244	
8	34878390064523	కె. నరసింహులు, తండ్రి: చిన పెంచలయ్య, గౌరవరం, నెల్లూరు జిల్లా-524302	8.5 గ్రా॥
9	34878390064534	కె. నరసింహులు, తండ్రి: చిన పెంచలయ్య, గౌరవరం, నెల్లూరు జిల్లా-524302	28 గ్రా॥
10	180004039520	అమృతం పెంచలయ్య, తండ్రి: నరసింహులు, పి.డి. పల్లి, నెల్లూరు జిల్లా-524303	5.5 గ్రా॥

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (3) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (4) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (5) బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. (6) జిఎస్‌టి మరియు ఇతర ట్యాక్సులు పాటదారుడే భరించవలెను. (7) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (8) ఖాతాదారులు సదరు గడువులోగా ఋణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది 17-01-2023న సంబంధిత బ్రాంచ్ ఆవరణలో వేలం వేయబడును. (9) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేది:07-01-2023, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

మాగుంట లేఅవుట్ బ్రాంచ్, ప్లాట్ నెం. 468బి, మాగుంట లేఅవుట్, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు-524003.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

కు:

(1). శ్రీ జంపాల పూర్ణ చందు, తండ్రి: తిరుపయ్య నాయుడు, గొలగమూడి కోట్స్, డోర్ నెం. 26-16-41, గొలగమూడి రోడ్డు, కొండాయపాలెం, ఆంధ్ర కేసరి నగర్, నెల్లూరు-524004, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా (ఋణగ్రహీత).

(2). శ్రీమతి జంపాల కవిత, భర్త: జె పూర్ణ చందు, డోర్ నెం.26-16-41, గొలగమూడి కోట్స్, కొండాయపాలెం, ఆంధ్ర కేసరి నగర్, నెల్లూరు-524004 (ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా నెల్లూరు మాగుంట లేఅవుట్ (2844) బ్రాంచ్ నుండి శ్రీ జంపాల పూర్ణ చందు, మరియు శ్రీమతి జంపాల కవిత పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

లోన్ స్వభావం & లోన్ అకౌంట్ నెం.	లోన్ మొత్తం మరియు లోన్ తేది	ఈ తేది నాటికి వడ్డీతో కలుపుకొని మొత్తం బకాయి	వడ్డీ రేటు
హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 2844619001559	రూ.22,00,000/- తేది:25.05.2016	రూ.19,36,489.84/- తేది: 01.12.2022 నాటికి	9.65%

[illegible] ... 26.12.2022 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించబడింది. [illegible] రూ.19,36,430.84/- (అక్షరాల పందొమ్మిది లక్షల ముప్పై ఆరు వేల నాలుగు వందల ముప్పై [illegible] పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును [illegible] సెక్షన్ 13(2) క్రింద [illegible] సెక్షన్ 13(4) క్రింద [illegible]

SARFAESI చట్టం సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారం [illegible]

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, కొండాయపాలెం ఏరియా, వార్డు నెం.26-1, [illegible] సర్వే నెం.362, [illegible] గ్రౌండ్ ఫ్లోర్ 1 అంతస్తు [illegible] రెసిడెన్షియల్ బిల్డింగ్. డీడ్ ప్రకారం హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.[illegible] దక్షిణం: ప్లాట్ నం.[illegible] తూర్పు: [illegible] పడమర: [illegible] టైటిల్ హోల్డర్: శ్రీ జంపాల పూర్ణ చందు.

తేది: 27.12.2022, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి,కెనరా బ్యాంక్

క్రీడల్లో 'జెనెక్స్' విద్యార్థుల ప్రతిభ



నెల్లూరు(టౌన్): వీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడల్లో తమ విద్యార్థులు పతకాలను సాధించారని జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్లు వెంగళ్‌రెడ్డి, కొండల్‌రావు తెలిపారు. పతకాలను సాధించిన విద్యార్థులను హరనాథపురంలోని జెనెక్స్ విజన్ డిగ్రీ కళాశాలలో శనివారం అభినందించిన అనంతరం వారు మాట్లాడారు. వర్సిటీ తరఫున అమూల్య, కావేరి, మధుమతి, భార్గవి, వినూత్న, జయశ్రీ, సౌమ్య, దీప్తిబాయ్, వంశీకృష్ణ ప్రాతినిధ్యం వహించి పతకాలను సాధించారని పేర్కొన్నారు. పలు క్రీడాంశాల్లోనూ విశేష ప్రతిభను కనబర్చారన్నారు. ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, పీడీ బాబు తదితరులు పాల్గొన్నారు.

బెదిరించడం.. నగదు దోచుకోవడం..

- నెల్లూరులో హోంగార్డు నిర్వాకం
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నెల్లూరు(క్రైమ్): ఓ హోంగార్డు ఏకంగా దోపిడీ దొంగ అవతారమెత్తాడు. ఓ వ్యక్తి ఫిర్యాదుతో నెల్లూరు చిన్నబజారు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న ఓ హోంగార్డు లాడ్జీలు, హోటల్స్ వద్ద మాటువేసి అటుగా వెళ్లే జంటలు, అనైతికబంధాలతో వచ్చేవారిని పోలీస్‌నంటూ బెదిరించి అందినకాడికి దోచుకుని జల్సాలు చేయసాగాడు. రెండురోజుల క్రితం సండే మార్కెట్ సమీపంలో బైక్‌లో వెళ్తున్న దంపతులను ఆపి ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు? మీ సంగతి నాకు తెలుసంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తాము దంపతులమని చెబుతున్నా వినిపించుకోకుండా వారిపై దౌర్జన్యం చేసి అందినకాడికి దోచుకున్నాడు. ఈ ఘటనపై దంపతులు మరుసటిరోజు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు కేసు నమోదు చేసి సాంకేతికత ఆధారంగా నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని శనివారం విచారణ చేపట్టారు. అతను గతంలోనూ ఇలాంటి పనులకే పాల్పడినట్లు, ఓ పోలీసుస్టేషన్‌లో పని చేస్తున్న సమయంలోనూ అక్కడ రికార్డులను తస్కరించినట్లు సమాచారం. నేడో, రేపో అరెస్ట్ చూపించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) : 130
లేయర్ (లైవ్) : 85
బ్రాయిలర్ చికెన్ : 226
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 250
లేయర్ చికెన్ : 145

పొదలకూరు



నిమ్మధరలు (కిలో)
పెద్దవి : రూ.17
సన్నవి : రూ.10
పండ్లు : రూ.4

సండే క్లాసిఫైడ్స్ – సాక్షి

EDUCATION

DIRECT FINAL YEAR
■Last Chance:10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629 [T-1897]

HOME TUTIONS
■1to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటివద్దే/మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమీ. 99635 18004 [NA-21558]

REAL ESTATE

■శ్రీనివాసకన్నుల్‌టెన్సీ:మహావీర్, క్రిష్ణవేణి, త్రివేణి, ప్రశాంతి,వసుధ, RK, MK, హనుమగిరి, విజయలక్ష్మీపార్క,జనచైతన్య,అపోలో,ఆదిత్య,ద్వారకామయిలలో ప్లాట్లు కొనబడును. సంప్ర: 90004 34754. [NA-21586]

■ముత్తుకూరునిఅనుకొనిపంటపాలెంపోయే రోడ్డులో 4 ఎకరముల పొలం అమ్మబడును మరియు నెల్లూరు నగరం,మాగుంటలేఅవుట్, ఇస్కాన్ సిటీలలో ప్లాట్స్ అమ్ము/కొనదలచిన. 97038 26786. [NA-10399]

■స్పాట్ క్యాష్‌తో కనుపర్తిపాడులోని శ్రీగిరి, రాజ్యలక్ష్మీ, వెంకటరమణ, వసుధ, ఆర్‌కె, విజయలక్ష్మీ, కావేరి, సిరి లేఅవుట్లలోని ప్లాట్‌లు కొనబడును, అమ్మబడును. 98494 89529. [NA-10400]

■ధనలక్ష్మీపురం, కాకుపల్లి, సింధూ తపోవన్, యం.జి.బ్రదర్స్, అగ్రిగోల్డ్, పార్థసారధి, ఆదిత్య, అపోలో లేఅవుట్‌లలో ప్లాట్లు కొనబడును. వివరములకు సంప్రదించండి: 98664 10052. [NA-5205]

■కాకుపల్లి నుండిచిన్న చెరుకూరుకు పోవు రోడ్డులో ఉన్న లేఅవుట్‌లలో ప్లమ్ కాస్ట్, ఎం.జి.బ్రదర్స్ సుమిత్రానగర్, సింధు తపోవనం, అగ్రిగోల్డ్ లేఅవుట్‌లలో ప్లాట్లు అమ్మదలచిన 94946 47066. [NA-21538]

■నెల్లూరులోని అన్ని లే అవుట్స్, పడారుపల్లి, కొండాయపాళెం, కనుపర్తిపాడు, వేదాయపాళెం, బి.బి. నెల్లూరు, చెముడుగుంట, కాకుటూరు, వెంకటాచలం, పొదలకూరు&ముత్తుకూరు రోడ్డు ఏరియాలలో ప్లాట్లు అమ్మదలచిన / కొనదలచిన సంప్రదించండి. 97048 87789, 94409 34689. [NA-21539]

BUILDING FOR SALE

■కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. నెల్లూరు ట్రంక్ రోడ్ నందు 6 అంకణాల 3 అంతస్తుల షోరూం బిల్డింగ్ అమ్మబడును. ధర: 2కోట్ల 40లక్షలు. 85వేలు నుంచి లక్ష రూపాయలు అద్దె వచ్చును. నో బ్రోకర్స్. 9948649818 [G-5940]

FLAT FOR SALE

■Newly Constructed 2BHK Flats for sale in ISKON City, Nellore, Ready to move Owner. Ph: 8142961601. [WB-45655]

■నెల్లూరు సింహపురి (మెడికవర్) హాస్పిటల్ వెనుక కావేరి టవర్స్‌లో ఫ్లాట్ నెం. 502 అమ్మబడును. సంప్ర॥ 6303918409. [C-781256]

■నెల్లూరు RTO ఆఫీస్ రోడ్డులోని Hinduja Residency నందు ఆధునిక హంగులతో అనుకూలమైన ధరలలో East/West Facing 1050/1070 Sft అడుగుల నిర్మాణం కలిగి తక్షణమే గృహ ప్రవేశమునకు సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. 6301430789,9988008989. [NA-21574]

HOUSE FOR SALE

■నెల్లూరు, బి.వి.నగర్, సాయిబాబాగుడి ఎదురు వీధి, మినిబైపాస్‌కి 4వ ప్లాటు దక్షిణం ఫేస్ 33.3 అం॥ స్థలంలో పాత ఇల్లుతో అమ్మబడును. సంప్రదించండి: 91779 09084. [NA-11352]

■హరనాథపురం 2వ వీధిలో ఇల్లు అమ్మబడును.G+2,స్థలం45అంకణములు.వివరములకు సంప్రదించండి: 90306 50916. [NA-21581]

■నెల్లూరు బాలాజీనగర్ 16వ క్రాస్‌రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్‌లో 51అం॥ల స్థలం (బిల్డింగ్‌తో) అమ్మకమునకు కలదు. No Brokers, Direct Buyers సంప్రదించండి: 94482 86029, 97010 01798. [NA-516]

■హరనాథపురంలోని సిల్వర్‌ఓక్స్ స్కూలు దగ్గర గృహప్రవేశంనకు సిద్ధంగా ఉన్న 2BHK న్యూ హౌస్ with కారు పార్కింగ్ సౌకర్యంతో అమ్మబడును. సంప్ర॥ 99890 60890, 76608 34505. [NA-21536]

■చిల్డ్రన్స్‌పార్క్ దగ్గరలో జగదీష్ నగర్‌లోపల విశాలమైన రెండు కార్లు పార్కింగ్‌తో డూప్లెక్స్ హౌస్ with లిఫ్ట్ కట్టించి ఇవ్వబడును. బడ్జెట్:1.5 Cr. సంప్రదించండి. 70362 31356. [NA-21563]

FOR SALE

■నెల్లూరు నగరంలో ప్రభుత్వ గుర్తింపు గల ఇంగ్లీష్ మీడియం స్కూలు కొనదలచినవారు సంప్రదించండి: 63009 57978. [NA-5204]

LAND FOR SALE

■120Acres, Converted Land Rachapalam Village, Ozili mandal, (a) Nellore District Between Gudur to Naidupet 1.5km inside to NH-16 Chennai Highway. Can use for Industrial or any other Multi Purpose Activity. 9848110543/ 8885566086. [HA-90468]

LOSS OF PASSPORT

I, PASUPULETI SIVA KUMAR S/o.PASUPULETI KOTESWARA RAO Residing of D.No.2-205, Last Street, J.R. Pet, Atmakur - 524322, SPSR Nellore DLAP. I have lost my passport bearing No.J5497745 While I was travelling from N.B.T to Dycus Road Centre, Nellore - 4. for the Purpose of Xerox copies on 19/12/2022. If Anyone found please inform at the above address.

RE-WANTED

■ఒంగోలు నుండి సూళ్ళూరుపేట హైవే మెయిన్ రోడ్డు ఫేసింగ్‌లో 1ఎకరము నుంచి 5 ఎకరముల స్థలము కావలెను. వివరములకు సంప్రదించండి: 93855 94333. [NA-21579]

PLOT FOR SALE

■బుచ్చిరెడ్డిపాళెం నుడా పరిధిలో 20 అంకణముల ప్లాట్స్. రూ. 6,00,000 అమ్మబడును. సంప్రదించండి: 63006 92596, 80081 64174. [NA-1227113]

■నెల్లూరు,ధనలక్ష్మీపురం K.G.Kకళ్యాణమండపం ఎదురు రోడ్డులో కార్నర్ ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్. సంప్రదించండి: 88976 92463. [NA-787828]

■నెల్లూరు నగరానికి అతి చేరువలో కృష్ణపట్నం పోర్టు రోడ్డుకి NUDA అప్రూవ్ గల 25 అం॥ల తూర్పుఫేస్ ప్లాట్లుకలవు. అం. కేవలం 75,999/- మాత్రమే, లోన్‌సదుపాయంకలదు.9941913783 [NA-11211]

■నెల్లూరు, బి.వి.నగర్ నందు 28అం॥ల ఖాళీ స్థలముఅమ్మబడును. అంకణం ధర: 115000/-. క్యాటరింగ్‌లకు, గోడౌన్స్‌కు అనుకూలం. సంప్ర: 99125 12475, 94914 58319. [N-1227137]

■కమర్షియల్ ప్లాట్, సింహపురి హాస్పిటల్ సెంటర్, 80Ft., చింతారెడ్డిపాళెం రోడ్ ఫేసింగ్‌కి 65అం॥లు రెండు వైపుల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 83749 75054, 99666 61094. [NA-11212]

■నెల్లూరు నుడా పరిధిలో DTCP అప్రూవ్ లేఅవుట్ ప్లాటు అన్ని వసతులతో అమ్మబడును. అం॥ 45వేలు నుండి 3లక్షల వరకు బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 63005 35661. [NA-21580]

■లే అవుట్ డెవలప్‌మెంట్ ల్యాండ్ కావలెను. 22/32/62/120/150 వేలు అంకణం రేటుతో ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్లు కలవు. వివరములకు సంప్రదించండి : 83098 85522. [NA-5054]

■నెల్లూరు కార్పొరేషన్ 2వ వార్డు నరుకూరు సెంటర్ ప్రక్కనే DTCP లే అవుట్‌లో 19 అంకణాల తూర్పు ప్లాటు అమ్మకానికి కలదు. కావలసిన వారు సంప్రదించండి: 9381243199. [NA-21547]

■త్రివేణి రియల్ ఎస్టేట్, చెముడుగుంట, నెల్లూరు నందు ప్లాట్ నెం. 278 మరియు 279, అమ్మకమునకు కలదు. సంప్రదించండి. రాఘవేంద్ర రావు, అడ్వకేట్, ఫోన్ : 94402 75175. [NA-3087]

■పొతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో నూతన NUDA లే అవుట్ నందు 25అం॥ల ఈస్ట్, వెస్ట్ ప్లాట్లు సేల్స్‌కు కలవు. వివరములకు సంప్రదించండి: 78938 16550. [NA-21567]

■పొతిరెడ్డిపాళెం వారధిసెంటర్ సమీపంలో NUDA లే అవుట్ నందు 25అం॥లు ప్లాట్లు అమ్మబడును. వివరములకు సంప్రదించండి: 99088 79397. [NA-21518]

■నెల్లూరు జిల్లా, కావలి మండలం, మద్దూరుపాడు గ్రామం నందు కమర్షియల్ Plot 720 చ.గ.లు (or) 90 అంకణాలు, గుంటూరు హైవే, తూర్పు ఫేసింగ్ అమ్మకానికి కలదు. ప్రైమ్ లోకేషన్, క్లియర్ టైటిల్, మున్సిపల్ ట్యాక్స్ కడుతున్నాము. సంప్ర: Ph: 9948846208, 9848456899 [HA-790]

TO-LET

■Fully Furnished 1250 Sqft Space Available For Rent in Brundavanam, Nellore Sutable For Clinics / Office. Contact 99593 66677, 80749 91375. [NA-1435]

■Fully Furnished Pent House Available in Brundavanam, Nellore. Rent : 12000/-. Contact 99593 66677, 80749 91375. [NA-1436]

■Single Room with Attached Bathroom Fully Furnished AC/TV/Cot Available For Rent 6000/-Per Month. Near Brundavanam, Nellore.Contact 8074991375,9959366677. [NA-1437]

■For Office Use Ground Floor (1400sft) Near Central Bank of India- B.V. Nagar- Nellore. PH: 9885379299, 8500853929. [C-789487]

■నెల్లూరు, కొండాయపాళెంగేట్ దగ్గర 2అంతస్తుల భవనం ఆఫీసులకుఅద్దెకు ఇవ్వబడును. వివరములకు సంప్రదించండి: 79811 23735. [N-787829]

■హరనాథపురం 2వ వీధిలో 2బెడ్ రూమ్ ఇల్లు బాడుగకు ఇవ్వబడును. అన్ని వసతులు కలవు. వివరములకు సంప్రదించండి: 63052 41071. [NA-21582]

■నెల్లూరు సిటీ వి.ఆర్.కాలేజ్ నందు అన్ని వసతులు కలిగిన డబుల్ బెడ్‌రూమ్ అపార్టుమెంట్ కలదు. సంప్రదించండి: 94406 91144. [NA-21576]

■నెల్లూరు MGమాల్ ప్రక్కన 1200 Sft. గల బిల్డింగ్ మొత్తంగా కాని / విడివిడిగా కాని ఆఫీసులకు / గోడౌన్స్‌లకు బాడుగకు ఇవ్వబడును. కారు పార్కింగ్ వసతి కలదు. సంప్ర॥ 8106584618. [NA-21583]

■నెల్లూరు,పొదలకూరురోడ్,పోలీస్ కాలనీ ఎదుట సమ్మర్ స్టోరేజి ట్యాంకు దగ్గర 2&1 బెడ్ రూమ్ (1వ ఫ్లోర్) అన్ని వసతులు గల ఇల్లు బాడుగకు. సంప్ర: 99858 48691, 98497 33312. [NA-2380]

MISSING

గర్షం లక్ష్మీరెడ్డి S/o పేరరాఘవ రెడ్డి వయస్సు 50 సం॥లు వేదాయపాళెం, నెల్లూరు వారి విషయము 20.12.2022న కెలాక్స్, విధితం స్కూటర్‌పై గాంధీనగర్ నుండి వేదాయపాళెం వెళ్తుండగా నెల్లూరు రిజి॥ ఆఫీసు నందు రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ దాక్యుమెంటు నెం. 3564/1994 పోయినవి. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు
Cell : 9177439080

■కమర్షియల్(G+1=4500Sft) బ్యాంక్,హాస్పిటల్, ఆఫీసు, కిడ్స్ స్కూల్, సూపర్ మార్కెట్ అనుకూలమైనది అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ దగ్గర బాలాజి నగర్, నెల్లూరు. సంప్ర: 99855 07507. [NA-21501]

■ నెల్లూరు సిటీ బృందావనం సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్ 4th ఫ్లోర్ సింగిల్ బెడ్ రూం ఇల్లు ఫ్యామిలికి లిఫ్ట్ సౌకర్యంతో బాడుగకు కలదు. సంప్ర: 9963014114. [C-781262]

■నెల్లూరు బాలాజీనగర్, మసీద్ సెంటర్ దగ్గరలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ATM ప్రక్కన ATM లకు మరియు డిపాజిట్ మెషిన్లు పెట్టుకొనుటకు అనుకూలమైన 145చ.అ.ల షాప్ రూమ్ బాడుగకు కలదు. వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 98493 27857, 98491 00998. [NA-1458]

SERVICES

GOLD FINANCE
■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786657]

■ వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకుల నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రిటైల్‌తో సరఫరా చేయబడును. ఫోన్ : 77290 47122 [V- 6027]

HEALTH CARE

RHEUMATOLOGY
■డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్లవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి,9391344644, 9704582045. [T-387]

MARRIAGE SERVICE
■కాపు/వయస్సు 46/విడో/ గవర్నమెంట్ జాబ్ పిల్లలు లేని అందమైన ఒంటరి వధువుకు తోడు కావలెను. కుల పట్టింపులు లేవు. సంప్ర॥ 8555049093 [G-776116]

TOURS & TRAVELS
■గంగా పుష్కరాలు స్పెషల్ యాత్రలు: ఏప్రిల్ 2023 & సంపూర్ణ శ్రీలంక రామాయణ యాత్ర రూ.55000/-. సంప్ర: శ్రీసాయి కృష్ణ టూర్స్ & ట్రావెల్స్. 9494570777, 9989970777. [NA-5165]

■కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]

WANTED

■Sri Netaji Pilot School, Srinivasa Agraharam, Nellore-524001. Wanted PET & Male Wardens. Contact 96181 84673. [NA-5235]

■Wanted Female Receptionist & Male Fitness Trainer. for more details Contact : 9030111935, 9949403797. [NA-21535]

■Viranchi Requires Marketing Executives For CC Cameras & Motorola Walkies , Two Wheeler Must, Call: 92464 31118, 97019 55118. [NA-21566]

■Wanted Staff:Telecallers(F)-4, Receptionist(F)-2, Marketing Executives(M) - 7, Admins(F)-2,Wardens (M&F)- 4, Accountant (M/F) - 2. Contact 90303 18060. [NA-11347]

■Wanted Systam Operator Qlf: Degree Freshers, Time 9.30am to 6pm. Location Nellore Town Only. Contact 90307 43622, 77029 34887. [NA-10397]

■Wanted Tally Accountant's Supervisor's, Cashier's, Sri Durga Foods, Navalak Garden's, 3rd Mile, Nellore:-2. Contact No:- 7013787779. [NA-5071]

■ Jai Kamtanath & Company Toll Plaza Agency (AP & TS) Requires, Sr.ACC, Accountant, IT Technician, Q. M.Com, D.EEE, B.Tech, Freshers, 7981438290. [T-595]

■Wanted Teaching Faculty. Computer Teacher - 2, Medical Laboratory Technician -2, Bio Medical Engineer - 2, DTP Designer -2. Food and Accommodation will be provided. Contact 9160030660. [NA-10396]

■Wanted (1) ACCOUNTANTS (Vacancies 2): Qlf: CA (Inter) or B.Com with Tally Experience (2) Office Assistants (Vacancies-2) Qlf: 10th/Inter.Contact : KBR Tax Consultancy, Haranadapuram, Nellore. Cell: 9346224848,9951499353. [NA-510]

■ఆసియా మొబైల్స్ యాక్సెసరీస్ షాపు నందు (లస్సీసెంటర్,ట్రంకురోడ్డుదగ్గర) పని చేయుటకు అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. ఆకర్షణీయ జీతం ఇవ్వబడును. సంప్ర: 93471 10899. [NA-517]

■ ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర:6301728311 [G-776005]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776007]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■నెల్లూరు సిటి నందు పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. వివరములకు సంప్రదించండి: 80083 59490. [NA-5236]

■శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు గూడూరు, నెల్లూరులో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. 9700110061, 73866 40043. [NA-5230]

■అకౌంట్ సెక్షన్ నందు అనుభవం ఉన్న లేడీస్ కావలెను. వివరములకు సంప్రదించండి: 93986 44232, 94454 54786. [NA-21546]

■ Nellore లో Internet Cable హెల్పర్స్ & Technicians కావలెను. Salary 12,000 - 16,000. Contact : 99633 86499. [NA-5231]

■అమృత మోటార్స్ (ఫోర్స్ మోటార్స్) షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, 4వీల్ లైసెన్స్ ఉన్న వారికి ప్రాధాన్యత. అయ్యప్పగుడి దగ్గర, నెల్లూరు. 95812 99916, 94929 34103. [N-1227136]

■ప్రముఖLife InsuranceCompanyనందు Team Leaders కొరకు ఇంటర్వ్యూస్ జరుగుచున్నవి. Sal+Incentive-56,000/-,Qlf:Inter & Above. సంప్రదించండి: 77310 88489. [NA-5232]

■ఫోటో స్టూడియోలో పని చేయుటకు ఫోటో షాప్‌లో అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. నెల్లూరు. వివరములకు సంప్రదించండి: 98859 43043, 93476 37765. [NA-1407]

■నెల్లూరులో ప్రముఖ యాడ్ ఏజెన్సీకి డిజైనర్ కావలెను.ఫోటోషాప్,పేజ్‌మేకర్, Coreldraw (తెలుగు)లో అనుభవం ఉన్న వారు కావలెను. వివరములకు సంప్రదించండి: 98491 88889. [NA-1461]

■10th పాసైన స్త్రీ, పురుషులు మీ ప్రాంతాల్లో ఉంటూ ప్రముఖ భీమా, రియల్ ఎస్టేట్ కంపెనీలకు ఏజెంట్లుగా కావలెను. జీతం: 15వేలు. సంప్రదించండి: 83746 99751. [NA-5237]

■ఆక్వాఫీడ్ మార్కెటింగ్‌లో Exp 2సం॥, స్వంత టూవీలర్‌ఉన్న 40సం॥లోపు వయస్సుగల Male మార్కెటింగ్ పర్సన్స్ నెల్లూరులో పని చేయుటకు కావలెను. 97015 15664, 7013332153. [NA-10401]

■లీలా ఇంటీరియర్స్ నందు జాబ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 15000-20000. Qlf: Degree to MBA, కనకమహల్‌సెంటర్, నెల్లూరు. 9533433359. [NA-21572]

■నెల్లూరు టౌన్ నందు మ్యారేజ్ బ్యూరోలో ఆఫీస్ స్టాఫ్‌గా పని చేయుటకు వివాహమై ఉన్న మహిళలు కావలెను. 10th పైన చదివి, ఇంగ్లీష్ చదువుట, వ్రాయుట వచ్చి ఉండాలి. Ph: 94912 19494. [NA-21570]

■రిచ్‌స్టైల్ జెంట్స్ & కిడ్స్ రెడిమెడ్ షాపులో పని చేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 12000/-. కో-ఆ॥బ్యాంక్ కాంప్లెక్స్, గాంధీబొమ్మ వద్ద నెల్లూరు. 98488 63180. [NA-519]

■నెల్లూరు యురేకా ఫోర్బ్స్ నందు పని చేయుటకు 2వీలర్ కల్గిన టెక్నీషియన్స్ (ఇంటర్ / ఐ.టి.ఐ) మరియు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. ఆకర్షణీయ జీతం. సంప్ర: 83098 79578, 63011 43747. [NA-520]

■నెల్లూరు టౌన్‌లో మా షోరూమ్స్‌ను మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ ఉండవలెను. ఆకర్షణీయమైన జీతం. వివరములకు సంప్రదించండి: 98487 45229. [NA-21585]

■KTMబైక్ షోరూం నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కం సర్వీస్ అడ్వైజర్స్ కావలెను. బయోడేటాతో సంప్ర. వేదాయపాళెం - నెల్లూరు. 70135 69269. [NA-1448]

■నవతా టెక్స్‌టైల్స్, JV స్ట్రీట్, పాత రాధా థియేటర్ వీధి, నెల్లూరు నందు పని చేయుటకు న్యూ హెల్పర్స్-ఇద్దరు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ 93981 82002. [NA-512]

■నెల్లూరు టౌన్‌లో సైట్‌లో పని చేయుటకు స్టాఫ్ (జంట్) కావలెను. ఆకర్షణీయమైన జీతం. Qlf : 10th to డిగ్రీ. వివరాలకు సంప్రదించండి. 8639330705, 6305880184. [NA-21564]

■నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పని చేయుటకు అనుభవం గల రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ కలదు. సంప్రదించండి. సెల్ : 97002 28272. [NA-11210]

■మార్కెటింగ్ మేనేజర్స్ (Male) కావలెను. (8 గం॥ డ్యూటీ, 15 వేలు జీతం+ ఇన్సెంటివ్స్ & TA) Qlf: డిగ్రీ – PG, Age:30-40, Mega Mart, BV Nagar. Cont : 7680077931. [NA-5227]

■సెక్యూరిటీ ఫీల్డ్‌లో మార్కెటింగ్ & ఆపరేషన్స్‌లలో అనుభవమున్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. 25 వేలు జీతం+ఇన్సెంటివ్స్& TA, DA. Mega Force Security, BV Nagar. 7680077930. [NA-5228]

■సేల్స్‌బాయ్స్ & గర్ల్స్ కావలెను. (8 గం॥ డ్యూటీ 12వేలు, 10 గం॥ డ్యూటీ – 15వేలు జీతం) Qlf : 10th-Degree, Age : 20-30, Mega Mart, BV Nagar. Cell : 7680077931. [NA-5229]

■ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్ సంప్రదించండి. 81429 06890. [NA-10395]

■మెడికల్ షాపు నందు పని చేయుటకు Full Time / Part Time అనుభవజ్ఞులైన Staff కావలెను. Experienceను బట్టి Salary ఇవ్వబడును. 93904 79880, 96182 64900. [NA-21562]

■ హరేకృష్ణ హోంకేర్ విజయవాడలో వృద్ధులను / పేషెంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు (M/F) కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం16,000/- ✆ 96405 28899, 96406 48899 [B-768]

■ప్రకాశం, పులపాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (జీతం : 12000/-) మరియు సూపర్‌వైజర్స్ (జీతం : 15,000/-) కావలెను. ఉచిత వసతి మరియు భోజనసౌకర్యం, PF, ESI సౌకర్యం కలదు. ✆ : 85004 98115, 99129 37996 [R-1234320]

■ప్రముఖ ఎలక్ట్రికల్ కంపెనీకి ఒంగోలు, మార్కాపురం, చీరాల, నాయుడుపేట, గూడూరులకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ఆసక్తిగల వారు సం॥ ✆ 77991 11188 [O-786186]

■ ప్రముఖ సెక్యూరిటీ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డులు కావలెను. ✆ 70935 72711, 99594 54050 [B-786717]

■ తేజ మీడియా నందు పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి మండలాల వారిగా విలేకర్లు (రిపోర్టర్స్) కావలెను. 7382472349 email: tejamedia.hr@gmail.com [G-776112]

■ నెల్లూరు టౌన్ లో ఇన్నోవా కార్ నడుపుటకు అనుభవం ఉన్న డ్రైవర్ వెంటనే కావలెను. సంప్రదించండి ఫోన్ : 7075332799. [HA-792768]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

■తనిష్క్ జ్యువలరీ నందు ఉద్యోగావకాశములు: సేల్స్ఎగ్జిక్యూటివ్స్(Male). అర్హత: ఇంటర్/డిగ్రీ. అనుభవమునుబట్టి జీతం&అలవెన్సులు ఉండును. అభ్యర్థులు తమ బయోడేటా & సర్టిఫికేట్‌లతో తనిష్క్ నందు సంప్రదించవలెను. 9573710777. [NA-5234]

■మా హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ (Male/Female)కావలెను. వివరములకు సంప్ర: మోడరన్ స్కిన్ & కాస్మటాలజి క్లినిక్, సాయిబాబా గుడి ప్రక్కన, సండే మార్కెట్ దగ్గర, నెల్లూరు. ఫోన్: 0861-2320628, 91824 91075. [NA-5233]

■ మన నెల్లూరులో ఉన్న మా కంపెనీలో వర్క్ చేయుటకు యువతీ, యువకులు కావలెను. లిమిటెడ్ వేకెన్సీస్ ఓన్లీ-35, Q: 8th to ఏదైనా డిగ్రీ. పార్ట్ / ఫుల్ టైమ్. జీతం: 12 - 20 వేలు (రూము + ఫుడ్ ఫ్రీ). లోకేషన్: నెల్లూరు. 7386600671, 9052836844. [A-230]

■ నెల్లూరులో ప్రముఖ సెక్యూరిటీ కంపెనీ తరపున పనిచేయుటకు సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డ్స్11,000, ASO 13,000 మరియు అనుభవం కల్గిన ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. అ:10th ఆపైన, 7680848899. [T-1901]

■ నెల్లూరు ముత్తుకూరులో సెక్యూరిటీ సూపర్‌వైజర్స్–5, జీతం: 20,000/- & గార్డ్స్–25 మంది కావలెను. జీతం: 15,000/- వీక్లీ ఆఫ్, PF & ESI, ఉచిత నివాసం, సబ్సిడీపై మీల్స్. సంప్ర॥ ✆ 93480 53188, 70329 71555 [B-1197930]

■లక్ష్మీప్రియ TVS షోరూమ్ MGమాల్ ప్రక్కన దర్గామిట్టలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, సర్వీసు సూపర్ వైజర్స్, స్పేర్స్ అసిస్టెంట్, లేడీ స్వీపర్లు కావలెను. ఇంటర్వ్యూ టైం:3PM to 5PM. నెల్లూరు టౌన్ వారికి మాత్రమే ప్రాధాన్యత. సంప్రదించండి: 0861-2346835/36. [NA-21584]

■నూతనంగా ప్రారంభించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేయుటకు 500 మంది సిబ్బందికావలెను.జీతం+ఆకర్షణీయమైనకమీషన్ ఇవ్వబడును.ఇంటర్వ్యూ: నెల్లూరు. ఆది, సోమ, మంగళవారాలలో జరుగును. సెల్: 9963222309. గమనిక:2023సం॥కుగాను ఇదే చివరిజాబ్ మేళా. [N-1159237]

క్లుప్తంగా

కలెక్టర్‌కు సత్కారం

నెల్లూరు(అర్బన్): ఈహెచ్‌ఎస్ సౌకర్యం ఉన్న ఉద్యోగుల కోసం నగరంలోని జీజీహెచ్‌లో ప్రత్యేకంగా ఓపీ వార్డు, మందుల గది, తదితరాలను ఏర్పాటు చేసిన తరుణంలో కలెక్టర్ చక్రధర్‌బాబును రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌస్, నరసింహమూర్తి, సంఘ నేతలు ఖాసిం, పరబ్రహ్మం, షాజహాన్, రవీంద్రబాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

4కే రన్ పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లూరు(అర్బన్): స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్న 4కే రన్ పోస్టర్లను జేసీ కూర్మనాథ్ ఆవిష్కరించారు. కలెక్టరేట్లోని తన చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జేసీ మాట్లాడారు. వివేకానందుడి లాంటి మహనీయుల చరిత్రను గుర్తుచేయడాన్ని అభినందించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్ సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, కార్తీక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'నారాయణ'లో మహిళా ఉత్సవ్

నెల్లూరు (టౌన్): నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఫేమ్ స్పార్కిల్ పేరుతో మహిళా ఉత్సవాలను శనివారం నిర్వహించారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులకు వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ నాగరాజకుమారి, డాక్టర్ దొరసానమ్మ, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, ఏజీఎం శ్రీధర్, కన్వీనర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్య పోటీలు

నెల్లూరు(బృందావనం): ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్యార్థులకు వేమన పద్య పోటీలను సింహపురి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు కడపలో ఈ నెల 19న నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారని చెప్పారు. విజేతలుగా నిలిచిన భవజ్ఞ, రేవతి, మానస, ప్రీతి, ప్రియాంక, జ్యోతి, నీలిమను సత్కరించారు. అసోసియేషన్ సభ్యులు రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తాం

• ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: నియోజకవర్గంలోని ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహిస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని 25వ డివిజన్లోని బుజబుజనెల్లూరులో క్రికెట్ పోటీలను శనివారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, షటిల్, తదితర క్రీడలకు అవసరమైన పరికరాలను ఐదు వేల మంది యువకులకు అందజేశానని చెప్పారు. రూరల్ ప్రాంతాల్లో క్రీడా పోటీలు మూడు నెలల పాటు కొనసాగేలా చూస్తామని తెలిపారు.


బ్యాటింగ్ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

తండ్రిపై హత్యాయత్నం

నెల్లూరు(క్రైమ్): తండ్రిపై హత్యాయత్నానికి పాల్పడిన తనయుడ్ని నవాబుపేట పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం మేరకు.. నవాబుపేట శివాలయ సమీపంలో మల్లికార్జున, వసంతమ్మ దంపతులు నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు అశోక్‌కుమార్‌కు వివాహమైంది. కరెంట్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. మద్యానికి బానిసై సంపాదించిన మొత్తాన్ని దానికే తగలేసేవారు. ఈ విషయమై అశోక్, భార్య మధ్య విభేదాలొచ్చాయి. మద్యం మత్తులో ఆమెను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేయడంతో కొంతకాలం క్రితం పుట్టింటికెళ్లిపోయారు. అప్పటి నుంచి పనికెళ్లడాన్ని అశోక్ మానేశారు. భార్యను తీసుకురావాలని, తాగేందుకు డబ్బులివ్వాలని తండ్రిని వేధించడం ప్రారంభించారు. మద్యం తాగి కత్తితో తండ్రిని శుక్రవారం పొడవబోయారు. కుమారుడ్ని నెట్టేసి మల్లికార్జున బయటకు పరుగులు తీశారు. వసంతమ్మ పెద్దగా కేకలేయడంతో స్థానికులు రావడాన్ని గమనించిన అశోక్ పరారయ్యారు. పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు హత్యాయత్నం కేసును ఎస్సై తిరుపతయ్య నమోదు చేశారు. పుల్లమ్మ సత్రం మార్కెట్‌యార్డ్ వద్ద నిందితుడ్ని అరెస్ట్ చేశారు.

సీఈ, ఎస్‌ఈకి సన్మానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): ఎస్పీడీసీఎల్ సీఈగా పదోన్నతి పొందిన విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా సర్కిల్ ఎస్‌ఈ వెంకటసుబ్బయ్యను ఆంధ్రప్రదేశ్ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు. మినీబైపాస్ రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు శేషారెడ్డి, దామోదర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు మధుసూదన్‌రెడ్డి, బెనర్జీ, శేఖర్, వెంకటేశ్వర్లు, విజిలెన్స్ సీఐ శ్రీనివాసరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్లు నరసింహమూర్తి, మురళి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని ప్రాజెక్ట్‌కు బహుమతి

నెల్లూరు(టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో బీబీఏ (డిజిటల్ మార్కెటింగ్) చదువుతున్న కీర్తి రూపొందించిన 'ఎ స్టడీ ఆన్ సేవింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ అవేర్నెస్ ప్యాట్రన్ ఆఫ్ లా ఇన్‌కమ్ హౌస్ హోల్డ్స్ ఇన్ ప్రగతినగర్ రూరల్ ఏరియా ప్రాజెక్ట్‌కు రాష్ట్రస్థాయిలో బహుమతి లభించింది. దీనికి సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ శనివారం వెల్లడించారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్‌లో భాగంగా కళాశాల అధ్యాపకుడు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో కీర్తి దీన్ని రూపొందించారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా రూ.పది వేల చెక్కు, ప్రశంసపత్రాన్ని విద్యార్థిని అందుకుందని తెలిపారు. విద్యార్థినిని ప్రిన్సిపల్, కామర్స్ హెచ్‌ఓడీ ప్రసన్నకుమారి, అధ్యాపకులు అభినందించారు.

కండక్టర్లకు నగదు ప్రోత్సాహకాలు

నెల్లూరు (క్రైమ్): నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసి సంస్థకు ఆదాయం తీసుకొచ్చిన కండక్టర్లకు అభినందన సభను నగరంలోని ఏపీపీటీడీ (ఆర్టీసీ) ఒకటో డిపో గ్యారేజీలో శనివారం నిర్వహించారు. కండక్టర్లు శైలజ, రాము, వాసుకు నగదు ప్రోత్సాహకాలను నెల్లూరు ఒకటో డిపో మేనేజర్ మురళీకృష్ణ అందజేశారు.

వృద్ధులపై నిర్లక్ష్యం తగదు

నెల్లూరు రూరల్: వృద్ధులపై కుటుంబసభ్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులునాయక్ పేర్కొన్నారు. కొత్తూరులోని నెహ్రూ వృద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

'డీకేడబ్ల్యూ'లో ముగిసిన శిక్షణ

నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్‌షిప్, ఎల్ఎమ్మెస్‌పై విద్యార్థులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జువాలజీ అధ్యాపకుడు చక్రపాణి, సువర్ణ, ఎన్నార్సీ కోఆర్డినేటర్ విక్టోరియా రాణి, ప్రిన్సిపల్ గిరి, వైస్ ప్రిన్సిపల్ రమణరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

నెల్లూరు(బృందావనం): ఫతేఖాన్‌పేటలోని శాంతినగర్‌లో ఉచిత వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించారు. తన తల్లి రాజమ్మ వర్ధంతిని పురస్కరించుకొని సింహపురి వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసీజీ, బీపీ, షుగర్, తదితర పరీక్షలు చేశారు. వైద్యులు ఫైరోజ్, రామ్‌ప్రసాద్, సింధురెడ్డి, తదితరులను సత్కరించారు. సంస్థ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాజేంద్రనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లైన్ల పనులను చేపట్టనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో సరఫరా ఆదివారం ఉండదని వెస్ట్ – 2 ఏఈ ఉదయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుమూడి బస్టాండ్, గుప్తా పార్క్, తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు.

అనర్హుల ఓట్లు తొలగించాలని వినతి

నెల్లూరు(అర్బన్): ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో అనర్హుల ఓట్లను తొలగించాలని సీపీఎం, సీపీఐ నేతలు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్లో డీఆర్వో వెంకటనారాయణమ్మకు వినతిపత్రాన్ని శనివారం అందజేశారు. నేతలు మోహన్‌రావు, సిరాజ్, ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతు'

నెల్లూరు (టౌన్): తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పేర్కొన్నారు. వర్చువల్ పద్ధతిలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. అసోసియేషన్ నేతలు రామకృష్ణ, బాలన్న, వేణుగోపాల్, మూర్తి, దేవయ్య, ఈశ్వరయ్య, ధనుంజయరెడ్డి, హరినాథ్, ప్రేమనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా రంగవల్లుల పోటీలు

నెల్లూరు (టౌన్): కాకుటూరులోని కృష్ణచైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రంగవల్లులు,, మ్యూజికల్ చైర్స్ పోటీలను సంతూర్ సోప్ సౌజన్యంతో శనివారం నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ మల్లికార్జునయ్య, అడ్మిన్ ప్రిన్సిపల్స్ జ్యోతి, సుబ్బారావు, హెచ్‌ఓడీలు ప్రసాద్, ఫణి, సంతూర్ సోప్ సేల్స్ ఆఫీసర్లు మస్తాన్, షబ్బీర్ పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..

నెల్లూరు రూరల్: వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డిని మర్యాదపూర్వంగా శనివారం కలిశారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. పలు అంశాలపై చర్చించారు.



ఎడ్ల బండలాగుడు పోటీలు ప్రారంభం

నెల్లూరు రూరల్: కోడూరుపాడులో ఎడ్ల బండలాగుడు పోటీలను కోలాహలంగా శనివారం నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకొని నిర్వహించిన పోటీలను వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మేలు జాతి రకం ఎద్దు పోటీల్లో పాల్గొన్నాయి. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, నేతలు కమలాకర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, కార్పొరేటర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రంగడి దేవస్థానంలో పూజలు

నెల్లూరు(బృందావనం): అధ్యయనోత్సవాల్లో భాగంగా నగరంలోని రంగనాథస్వామి దేవస్థానంలో రాపత్తు ఉత్సవాన్ని వేడుకగా శనివారం నిర్వహించారు. స్వామివారు ఉత్తర ద్వారంలో భక్తులను అనుగ్రహించారు. ఉభయకర్తగా ప్రభాకర్ రాజగోపాల్ వ్యవహరించారు. రంగనాథస్వామిని కమిషనర్ హరిత కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్తల మండలి చైర్మన్ శివకుమార్ ఆచారి, తదితరులు పర్యవేక్షించారు.

కమ్యూనిస్ట్ నేత ఈశ్వరయ్య జన్మదినం

నెల్లూరు (టౌన్): కమ్యూనిస్ట్ నేత ఈశ్వరయ్య జన్మదిన వేడుకలను నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలామోహన్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, నేతలు హరీష్, సురేష్, చరణ్‌గౌడ్, ముక్తియార్ పాల్గొన్నారు.


పారామెడికల్ కోర్సులకు కౌన్సెలింగ్

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జిల్లాలోని పలు పారామెడికల్ కళాశాలల్లో వివిధ రకాల కోర్సులకు గానూ కౌన్సెలింగ్‌ను నగరంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. డీఎంహెచ్‌ఓ పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రక్రియకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్డియాలజీ, అనస్థీషియా, క్యాథల్యాబ్, ఆప్తమాలజిస్ట్, ఈసీజీ, తదితర కోర్సులకు ఎంపిక చేశారు. ఏఈ రామ్‌గోపాల్, చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గంధ మహోత్సవం

నెల్లూరు(బృందావనం): కోటమిట్టలోని యూసుఫియా మసీదులో ఖాదర్ ఔలియా దర్గా నిషాన్ గంధ మహోత్సవాన్ని నిర్వహించారు. మసీదు కమిటీ ఆధ్వర్యంలో దువా చేశారు.







ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు అల్‌కరాజ్ దూరం

సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌నుంచి వరల్డ్ నంబర్‌వన్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్‌కరాజ్ తప్పుకున్నాడు. గత కొంత కాలంగా కుడి కాలి గాయంతో బాధపడుతున్న అతను సరైన సమయంలో కోలుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించాడు. గత ఏడాది సెప్టెంబర్ 12న అల్‌కరాజ్ ఏటీపీ చరిత్రలో అతి పిన్న వయసులో వరల్డ్ నంబర్‌వన్‌గా నిలిచాడు. అల్‌కరాజ్ దూరం కావడంతో డిఫెండింగ్ చాంపియన్ రాఫెల్ నాదల్ ఈ టోర్నీలో టాప్ సీడ్‌గా బరిలోకి దిగనున్నాడు.

పంత్ మోకాలికి శస్త్ర చికిత్స



కారు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న భారత క్రికెటర్ రిషభ్ పంత్‌కు ముంబైలో మోకాలి శస్త్రచికిత్స జరిగింది. డాక్టర్ దిన్షా పర్దీవాలా శుక్రవారం ఈ సర్జరీని నిర్వహించారని... ప్రస్తుతం పంత్ అబ్జర్వేషన్‌లో ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అతని రీహాబిలిటేషన్ పూర్తి అయ్యే వరకు పర్దీవాలా తగిన సూచనలు ఇస్తారని, వాటిని బీసీసీఐ డాక్టర్ల పర్యవేక్షణలో అమలు చేస్తారని బోర్డు అధికారి చెప్పారు.

మండే సూర్యుడు...

సూర్యకుమార్ 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సర్లతో 112 నాటౌట్

- చివరి టి20లో 91 పరుగులతో శ్రీలంకపై భారత్ ఘనవిజయం
- 2–1తో సిరీస్ వశం



సూర్యకుమార్

రాజ్‌కోట్: సూర్యకుమార్ యాదవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ఆఖరి మ్యాచ్‌లో శ్రీలంక కొట్టుకుపోయింది. టీమిండియా 91 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన భారత్ మొదట 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సూర్యకుమార్ (51 బంతుల్లో 112 నాటౌట్; 7 ఫోర్లు, 9 సిక్సర్లు) అజేయ సెంచరీ సాధించాడు. రాహుల్ త్రిపాఠి (16 బంతుల్లో 35; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) మెరిశాడు. అనంతరం శ్రీలంక 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. కుశాల్ మెండిస్ (23), షనక (23) టాప్ స్కోరర్లు.

సూర్య ది గ్రేట్ ఇన్నింగ్స్

నాలుగో బంతికి ఇషాన్ కిషన్ (1) వికెట్ తీసిన లంకకు ఆ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. కెరీర్‌లో రెండో మ్యాచ్ ఆడుతున్న రాహుల్ త్రిపాఠి మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, శుబ్‌మన్ గిల్ (36 బంతుల్లో 46; 2 ఫోర్లు, 3 సిక్సర్లు) మొదటి 9 బంతుల్లో సింగిల్ కూడా తీయలేకపోయాడు! తీక్షణ ఐదో ఓవర్లో 3 బౌండరీలు బాదిన త్రిపాఠి... కరుణరత్నే ఆరో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టాడు. అదే ఊపులో థర్డ్‌మ్యాన్ దిశగా షాట్ ఆడబోయి మదుషంక చేతికి చిక్కాడు. 'పవర్ ప్లే' ఆఖరి బంతికి సూర్య క్రీజులోకి వచ్చాడు. 6 ఓవర్ల పవర్ల ప్లేనే అయిపోయింది. మిగతా 14 ఓవర్ల పవర్ స్ట్రోక్స్ ఎలావుం టాయో 'స్కై' చూపెట్టాడు.

కవర్ డ్రైవ్, ర్యాంప్ షాట్లతో టచ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ స్కోరు బోర్డును ఆద్యంతం పరుగు పెట్టించాడు. స్పిన్, పేస్, గూగ్లీ ఇలా ఏ బంతి వేసిన తన శైలి షాట్లతో చెలరేగిపోయాడు. పేస్‌తో ముఖం మీదికి వచ్చే బంతుల్ని విడిచి పెట్టలేదు. అదే పనిగా ర్యాంప్ షాట్లతో సిక్స్‌లు, ఫోర్లుగా దంచేస్తూ 26 బంతుల్లోనే ఫిఫ్టీని అవలీలగా పూర్తి చేసుకున్నాడు. అతని షాట్లకు ఆకాశమే హద్దయ్యింది. ఫుల్ టాస్ బంతుల్ని, యార్కర్ డెలివరీల్ని మంచినీళ్ల ప్రాయంలా బౌండరీలకు తరలించాడు. ఎలా వేసినా దంచేశాడు. అతని ధాటికి మదుషంక 13వ ఓవర్లో 18 పరుగులు రాగా... తీక్షణ మరుసటి ఓవర్లో 2, 4, 6, 6, 1లతో సూర్య వేగం ఇంకాస్త పెంచాడు. ఆఖరి బంతిని ఆడిన గిల్ బౌండరీ కొట్టడంతో ఆ ఓవర్లో 23 పరుగులొచ్చాయి. కేవలం ఈ రెండు ఓవర్లలోనే భారత్ 113/2 నుంచి 154/2కు చేరింది. హసరంగ 15వ ఓవర్లో గిల్ క్లీన్‌బౌల్డయ్యాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా (4), దీపక్ హుడా (4) స్వల్ప వ్యవధిలోనే నిష్క్రమించినా... సూర్య బాదుడుకు అదేమంతా ప్రభావమే చూపలేదు. ఆఖర్లో జతయిన అక్షర్ పటేల్ (9 బంతుల్లో 21 నాటౌట్; 4 ఫోర్లు) చకచకా బౌండరీలు బాదాడు.

18వ ఓవర్ చివరి బంతికి భారత్ స్కోరు 200కు చేరగా, 19వ ఓవర్ తొలి బంతికి సూర్యకుమార్ (45 బంతుల్లో; 6 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీ పూర్తయ్యింది. పొట్టి ఫార్మాట్‌లో అతనికిది మూడో సెంచరీ కావడం విశేషం.

లంక గిలగిల

భారీ లక్ష్యం చూడగానే శ్రీలంక బ్యాటర్స్ బెదిరినట్లున్నారు. క్రీజులోకి 11 మంది దిగినా... అందులో ఏ ఒక్కరు కనీసం పాతిక పరుగులైనా చేయలేకపోయారు. గత మ్యాచ్‌లో విమర్శలపాలైన భారత బౌలింగ్ ఒక్కసారిగా దెబ్బతిన్న పులిలా పంజా విసిరింది. నిసాంక (15; 3 ఫోర్లు), అవిష్క ఫెర్నాండో (1), ధనంజయ (14 బంతుల్లో 22; 2 ఫోర్లు, 1 సిక్స్), అసలంక (14 బంతుల్లో 19; 2 ఫోర్లు, 1 సిక్స్) కెప్టెన్ షనక, హసరంగ (9) ఎవరు వచ్చినా ఆడింది కాసేపే! భారీ లక్ష్యానికి తగ్గ భాగస్వామ్యం ఒక్కటంటే ఒక్కటైనా నిలబడకుండా బౌలర్లు సమష్టిగా దెబ్బ తీశారు. దీంతో కనీసం 17 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది.



స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: ఇషాన్ (సి) ధనంజయ (బి) మదుషంక 1; గిల్ (బి) హసరంగ 46; త్రిపాఠి (సి) మదుషంక (బి) కరుణరత్నే 35; సూర్యకుమార్ నాటౌట్ 112; హార్దిక్ (సి) ధనంజయ (బి) రజిత 4; హుడా (సి) హసరంగ (బి) మదుషంక 4; అక్షర్ నాటౌట్ 21; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228.** వికెట్ల పతనం: 1–3, 2–52, 3–163, 4–174, 5–189. బౌలింగ్: మదుషంక 4–0–55–2, రజిత 4–1–35–1, తీక్షణ 4–0–48–0, కరుణరత్నే 4–0–52–1, హసరంగ 4–0–36–1.

శ్రీలంక ఇన్నింగ్స్: నిసాంక (సి) మావి (బి) అర్ష్‌దీప్ 15; మెండిస్ (సి) ఉమ్రాన్ (బి) అక్షర్ 23; ఫెర్నాండో (సి) అర్ష్‌దీప్ (బి) పాండ్యా 1; ధనంజయ (సి) గిల్ (బి) చహల్ 22; అసలంక (సి) మావి (బి) చహల్ 19; షనక (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 23; హసరంగ (సి) హుడా (బి) ఉమ్రాన్ 9; కరుణరత్నే (ఎల్బీ) (బి) పాండ్యా 0; తీక్షణ (బి) ఉమ్రాన్ 2; రజిత నాటౌట్ 9; మదుషంక (బి) అర్ష్‌దీప్ 1; ఎక్స్‌ట్రాలు 13; **మొత్తం (16.4 ఓవర్లలో ఆలౌట్) 137.**

వికెట్ల పతనం: 1–44, 2–44, 3–51, 4–84, 5–96, 6–107, 7–123, 8–127, 9–135, 10–137. బౌలింగ్: పాండ్యా 4–0–30–2, అర్ష్‌దీప్ 2.4–0–20–3, శివమ్ మావి 1–0–6–0, అక్షర్ 3–0–19–1, ఉమ్రాన్ 3–0–31–2, చహల్ 3–0–30–2.

చేతన్ శర్మకే మళ్లీ చైర్మన్ పదవి

భారత క్రికెట్ సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించిన బీసీసీఐ

18 నవంబర్ 2022...పనితీరు బాగా లేదంటూ చేతన్ శర్మ నాయకత్వంలోని సెలక్షన్ కమిటీని రద్దు చేసి కొత్తగా దరఖాస్తులు కోరిన బీసీసీఐ...

7 జనవరి 2023... సెలక్టర్లలో ఒకడిగా ఎంపిక కావడమే కాదు... కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పునర్నియామకం...



ముంబై: భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఐదుగురు సభ్యుల కొత్త సీనియర్ సెలక్షన్ కమిటీని ప్రకటించింది. చేతన్ శర్మ (నార్త్‌జోన్) చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సలీల్ అంకోలా (వెస్ట్), సుబ్రతో బెనర్జీ (ఈస్ట్), శివ్ సుందర్ దాస్ (సెంట్రల్), ఎస్.శరత్ (సౌత్‌జోన్) సభ్యులుగా ఉంటారు. టి20 ప్రపంచకప్‌లో భారత జట్టు వైఫల్యం అనంతరం బోర్డు రద్దు చేసిన కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన చేతన్ శర్మనే మరోసారి చైర్మన్ కావడం విశేషం. అయితే పేరుకు కమిటీ రద్దయినా...ఇదే బృందం న్యూజిలాండ్, బంగ్లాదేశ్ పర్యటనలకు, తాజాగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌కు కూడా జట్లను ఎంపిక చేసింది. టీమ్ పేలవ ప్రదర్శనపై జరిగిన సమీక్షా సమావేశంలో కూడా చేతన్ శర్మ పాల్గొన్నాడు.

ఎంపిక జరిగిందిలా...

సెలక్టర్ పదవి కోసం సుమారు 600 దరఖాస్తులు వచ్చినట్లు బీసీసీఐ ప్రకటించింది. అశోక్ మల్హోత్రా, జతిన్ పరాంజపే, సులక్షణా నాయక్ సభ్యులుగా ఉన్న బోర్డు క్రికెట్ అడ్వైజరీ కమిటీ ఇందులో అన్ని అర్హతలు ఉన్న 11 మందిని షార్ట్ లిస్ట్ చేసి జనవరి 1 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించింది. చైర్మన్‌గా గరిష్టంగా ఏడాదికి రూ. 1 కోటి వేతనం కావడంతో... ఇంతకంటే ఎక్కువగా ఆర్జిస్తున్న పలువురు మాజీ అగ్రశ్రేణి క్రికెటర్లు సెలక్టర్ కావడానికి ఇష్టపడటం లేదు.

అనుభవమిదీ...

చేతన్ భారత్ తరఫున 23 టెస్టులు, 65 వన్డేలు ఆడి 128 వికెట్లు పడగొట్టగా, సలీల్ అంకోలా 1 టెస్టు, 20 వన్డేలు ఆడి 15 వికెట్లు తీశాడు. 23 టెస్టులు, 4 వన్డేలు ఆడి 1375 పరుగులు చేసిన శివ్ సుందర్ దాస్ నేపథ్యం ఒడిషానే అయినా కెరీర్ చివర్లో విదర్భకు ఆడటంతో సెంట్రల్‌జోన్‌నుంచి అతని పేరును పరిగణలోకి తీసుకున్నారు. సుబ్రతో బెనర్జీ 1 టెస్టు, 6 వన్డేలు ఆడి 8 వికెట్లు పడగొట్టాడు. ఎస్.శరత్ ఒక్కడే అంతర్జాతీయ క్రికెట్ ఆడలేదు. అయితే దేశవాళీలో 139 మ్యాచ్‌ల ఘనమైన అనుభవంతో పాటు ఇటీవలి వరకు జూనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా పని చేయడం కూడా కలిసొచ్చింది.

టాటా ఓపెన్ విజేత గ్రీక్‌స్పూర్



పుణే: భారత్‌లో నిర్వహించే ఏకైక ఏటీపీ టోర్నీ టాటా ఓపెన్ మహారాష్ట్ర (ఏటీపీ 250) శనివారం ముగిసింది. సింగిల్స్‌లో నెదర్లాండ్స్ ఆటగాడు గ్రీక్‌స్పూర్ విజేతగా నిలిచాడు. ఫైనల్లో గ్రీక్‌స్పూర్ 4–6, 7–5, 6–3 స్కోరుతో బెంజమిన్ బోన్జి (ఫ్రాన్స్)ను ఓడించాడు. 2 గంటల 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి సెట్‌ను కోల్పోయినా...పట్టుదలతో ఆడిన 26 ఏళ్ల గ్రీక్‌స్పూర్ తన కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్ సొంతం చేసుకోవడం విశేషం. మరో వైపు డబుల్స్‌లో భారత జోడి శ్రీరామ్ బాలాజీ – జీవన్ నెడుంజెళియన్ రన్నరప్‌గా నిలిచింది. ఫైనల్లో సాండర్ గిల్ – జొరాన్ వీగన్ (బెల్జియం) ద్వయం 6–4, 6–4తో శ్రీరామ్–జీవన్‌లపై విజయం సాధించింది.

దక్షిణాఫ్రికా 149/6

సిడ్నీ: ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్‌లో దక్షిణాఫ్రికా పేలవ బ్యాటింగ్ ప్రదర్శన కొనసాగింది. మూడో టెస్టు నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి సఫారీ టీమ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఖాయా జోండో (39), తెంబా బవుమా (35) మాత్రమే ఫర్వాలేదనిపించారు. ఇప్పటికీ దక్షిణాఫ్రికా మరో 326 పరుగులు వెనుకబడి ఉంది. అయితే ఆసీస్ ఆధిపత్యం కనిపిస్తున్నా...టెస్టు 'డ్రా'గానే ముగియవచ్చు! చివరి రోజు ఆదివారం గరిష్టంగా వేయగలిగే 98 ఓవర్లలో మిగిలిన 14 దక్షిణాఫ్రికా వికెట్లను తీయడం ఆసీస్‌కు అంత సులువు కాదు. అంతకు ముందు వాన కారణంగా లంచ్ వరకు కూడా ఒక్క బంతీ పడలేదు. దాంతో ఓవర్‌నైట్ స్కోరు 475/4 వద్దనే తొలి ఇన్నింగ్స్‌ను ఆసీస్ డిక్లేర్ చేసింది. ఫలితంగా 195 పరుగులతో ఉస్మాన్ ఖాజా నాటౌట్‌గా నిలిచాడు. ఫ్రాంక్‌వారెల్ (197 నాటౌట్), సచిన్ (194 నాటౌట్) తర్వాత కెప్టెన్ ఇన్నింగ్స్ డిక్లేరేషన్‌తో 190ల్లో ఆగిపోయిన మూడో ఆటగాడిగా ఖాజా నిలిచాడు.

సినిమా



● పొన్నియిన్ సెల్వన్



● ఆర్ఆర్ఆర్

ఏషియన్ ఫిల్మ్ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు

● పొన్నియిన్ సెల్వన్‌కు ఆరు ● ఆర్ఆర్ఆర్‌కు రెండు

పదహారవ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌కు సంబంధించిన నామినేషన్స్ శనివారం వెల్లడయ్యాయి. ఈ అవార్డుల్లో రెండు భారతీయ చిత్రాలు 'పొన్నియిన్ సెల్వన్ 1', 'ఆర్ఆర్ఆర్'కి నామినేషన్స్ దక్కాయి. మణిరత్నం దర్శకత్వం వహించిన 'పొన్నియిన్ సెల్వన్ 1' ఆరు విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్) నామినేషన్స్ దక్కించుకుంది. విక్రమ్, 'జయం' రవి, కార్తీ, ఐశ్వర్యా రాయ్, త్రిష తదితరులు ముఖ్య తారలుగా ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందింది. తొలి భాగం గత ఏడాది సెప్టెంబరు 30న విడుదలై, దాదాపు 500 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసి బాక్సాఫీస్ రికార్డును సృష్టించింది. కాగా రెండో భాగం 'పొన్నియిన్ సెల్వన్ 2' ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజ్ కానుంది. ఇక గత ఏడాది సంచలన విజయం సాధించిన 'ఆర్ఆర్ఆర్' సినిమా రెండు విభాగాల్లో (బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్, బెస్ట్ సౌండ్) నామినేషన్ దక్కించుకుంది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా 2022 మార్చి 25న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1300 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిందీ చిత్రం. ఇక ఈ 16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో నామినేషన్ దక్కించుకున్నవారు అవార్డులూ అందుకుంటారా? అనేది మార్చి 12న తెలుస్తుంది. ఎందుకంటే ఆ రోజు హాంకాంగ్‌లో ఈ అవార్డుల వేడుక జరగనుంది.

బాఫ్టా లాంగ్ లిస్ట్‌లో ఆర్ఆర్ఆర్

95వ ఆస్కార్ అవార్డుల షార్ట్ లిస్ట్ (నాటు నాటు పాట), గోల్డెన్ గ్లోబ్ నామినేషన్స్.. ఇలా ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటిన 'ఆర్ఆర్ఆర్' చిత్రం మరో ఘనతను సాధించింది. 2023 బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) లాంగ్ లిస్ట్‌లో చోటు దక్కించుకుంది. నాన్ ఇంగ్లిష్ విభాగంలో 'ఆర్ఆర్ఆర్'కు చోటు దక్కింది. ఇదే విభాగంలో సౌత్ కొరియన్ ఫిల్మ్ 'డెషిసన్ టు లీవ్' ఉంది. ఇక ఈ బాఫ్టా లాంగ్ లిస్ట్ డాక్యుమెంటరీ జాబితాలో ఇండియాకు చెందిన 'ఆల్ దట్ బ్రీత్స్' కూడా ఉంది. ఈ ఏడాది జనవరి 19న బాఫ్టా నామినేషన్స్ రానున్నాయి. ఫిబ్రవరి 19న అవార్డుల ప్రదానం జరుగుతుంది. మరి... లాంగ్ లిస్ట్‌లో ఉన్న చిత్రాలు నామినేషన్ దక్కించుకుని, అవార్డూ దక్కించుకుంటాయా అనేది చూడాలి.

సౌత్ కొరియన్ మూవీకి 10 నామినేషన్లు

16వ ఏషియన్ ఫిల్మ్ అవార్డ్స్‌లో సౌత్ కొరియన్ థ్రిల్లర్ 'డెషిసన్ టు లీవ్' చిత్రం 10 విభాగాల్లో (బెస్ట్ ఫిల్మ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రస్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఎడిటింగ్, బెస్ట్ ఒరిజినల్ మ్యూజిక్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ సౌండ్) నామినేషన్స్ దక్కించుకుంది. ఇదే సినిమా 95వ ఆస్కార్ అవార్డుల్లో ఇంటర్‌నేషనల్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో షార్ట్ లిస్ట్ కావడం మరో విశేషం. అంతే కాదు.. ఈ ఏడాది కేన్స్ చిత్రోత్సవాల్లో బెస్ట్ డైరెక్టర్ అవార్డును ఈ చిత్రదర్శకుడు పార్క్ చాన్ వూక్ అందుకున్నారు.

అయ్యో ఏంటో ...

సంతోష్ శోభన్, ప్రియా భవానీ శంకర్ జంటగా అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన చిత్రం 'కళ్యాణం కమనీయం'. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న విడుదలవుతోంది. శ్రవణ్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని 'అయ్యో ఏంటో నాకు' అనే లిరికల్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, స్వీకర్ అగస్తి పాడారు. ''పెళ్లి నేపథ్యంలో సాగే ఆహ్లాదకర కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఈ చిత్రం రూపొందించారు. సంక్రాంతి పండగకి వస్తున్న మా చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.




● సంతోష్

"చిరంజీవిగారి జడ్జిమెంట్ పక్కాగా ఉంటుంది. 153 సినిమాలు చేసిన అనుభవం ఆయనది. అలాంటి చిరంజీవిగారు నేను చేసిన 'వాల్తేరు వీరయ్య' ఫైనల్ కాపీ చూస్తున్నారన్నప్పుడు రెండు రాత్రులు నిద్రపట్టలేదు. సినిమా చూశాక చిరంజీవిగారు నన్ను హత్తుకుని 'బ్లాక్ బస్టర్ కొడుతున్నాం బాబీ' అన్నారు.. ఆ మాటతో గర్వంగా ఫీలయ్యాను" అని డైరెక్టర్ బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) అన్నారు. చిరంజీవి, శ్రుతీహాసన్ జంటగా రవితేజ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 13న రిలీజ్ కానున్న సందర్భంగా బాబీ చెప్పిన విశేషాలు.

ఆ ఇద్దరిలా నేనూ సపోర్ట్ లేకుండా వచ్చా!

– దర్శకుడు బాబీ



● చిరంజీవిగారికి ఒక ఫ్యాన్ బాయ్‌గా 2003లో నా ప్రయాణం మొదలైంది. ఆయన సినిమాలో ఏదో ఒక విభాగంలో పని చేయాలనే కల ఉండేది. అలాంటిది మెగాస్టార్‌ని నేను డైరెక్ట్ చేసిన 'వాల్తేరు వీరయ్య' విడుదలవుతుండటం నా జీవితంలో స్పెషల్ మూమెంట్. ప్రెస్‌మీట్‌లో చిరంజీవిగారు నన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకున్న ఫోటోని ఫ్రేమ్ కట్టించుకుని ఇంట్లో, ఆఫీసులో పెట్టుకున్నా. ● 'వాల్తేరు వీరయ్య' కథని లాక్‌డౌన్‌కి ముందు చిరంజీవిగారికి చెప్పాను. అయితే లాక్‌డౌన్‌లో ప్రేక్షకులు ఓటీటీకి, డిఫరెంట్ కంటెంట్‌కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందర్నీ అలరించే కథ చెప్పాలని దృష్టి పెట్టాం.. ఆ ఆలోచనల నుంచి రవితేజగారి పాత్ర పుట్టింది. ఇద్దరి పాత్రలని సమానంగా డిజైన్ చేశాను. బీ, సీ సెంటర్ ఆడియన్స్‌తో పాటు మల్టీప్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని వాణిజ్య అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ● చిరంజీవిగారు హిట్‌కి పొంగిపోరు.. ఫ్లాప్‌కి నిరుత్సాహపడరు. రవితేజగారూ అంతే. ఏ సినిమాకైనా ఇద్దరూ ప్రాణం పెట్టి చేస్తారు. ఎలాంటి నేపథ్యం లేకుండా స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి, రవితేజగార్లలా నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చాను. వాళ్లిద్దరితో సినిమా చేయడం నా అదృష్టం. ● సంక్రాంతికి పోటీ ఉంటుంది.. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో? అయితే నవీన్, రవిగార్లు కావడంతో ఒత్తిడి లేదు. 'వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి' చిత్రాలకు నిర్మాతలు ఒక్కరే కాబట్టి రెండు సినిమాలూ బాగుండాలని పాజిటివ్‌గా ఎదురు చూస్తున్నాం. గోపీచంద్ డైరెక్టర్‌గా, నేను రచయితగా ఇద్దరం చాలా కాలం ప్రయాణం చేశాం. మేమిద్దరం ఒకే బ్యానర్‌లో రెండు చిత్రాలతో సంక్రాంతికి రావడం హ్యాపీగా ఉంది. ఒకరికొకరం ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నాం. ● చిరంజీవిగారిని అభిమానించే ఫ్యాన్స్ రవితేజగారిని కూడా అభిమానిస్తారు. చిరంజీవిగారి స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని రవితేజగారు ఎన్నో సార్లు చెప్పారు. సైడ్ క్యారెక్టర్స్ చేసుకునే రవితేజగారు స్టార్ హీరోగా ఎదగడం చిరంజీవిగారికి కూడా ఆనందమే. ఇద్దరికీ హిందీలో మంచి మార్కెట్ ఉంది కాబట్టే ఈ చిత్రాన్ని బాలీవుడ్‌లోనూ రిలీజ్ చేస్తున్నాం.

త్రిష కాదు.. కాజల్?

అజిత్ అరవైరెండో సినిమాలో కథానాయిక ఎవరు? కొన్ని రోజులుగా చెన్నై కోడంబాక్కమ్‌లో జరుగుతున్న చర్చ ఇది. ముందుగా నయనతార పేరు వినిపించింది. ఆ తర్వాత త్రిష పేరు తెరపైకి వచ్చింది. ఇప్పుడు కాజల్ అగర్వాల్ పేరు ప్రచారంలోకి వచ్చింది. అజిత్ 62వ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించనున్నారు. ఇందులో అజిత్ సరసన హీరోయిన్, విఘ్నేష్ భార్య నయనతార నటిస్తారనే ప్రచారం జరిగింది. కారణాలు బయటకు రాలేదు కానీ నయనతార నటించడంలేదట. ఆ తర్వాత త్రిషను సంప్రదించాలనుకున్నారని సమాచారం. అయితే త్రిష కూడా కాదట. కాజల్ అగర్వాల్‌ని ఫైనలైజ్ చేసే ఆలోచనలో యూనిట్ ఉందని సమాచారం. తల్లయ్యాక కాజల్ కొంత బ్రేక్ తీసుకుని, ఇప్పుడు మళ్లీ షూటింగ్స్ చేయడానికి రెడీ అయ్యారు. ప్రస్తుతం కమల్‌హాసన్‌తో ఆమె 'ఇండియన్ 2' చేస్తున్నారు. ఇక గతంలో అజిత్ సరసన కాజల్ 'వివేకం' (2017)లో నటించారు. సో.. మరోసారి ఈ జోడీ కుదురుతుందా? కొన్ని రోజుల్లో తెలిసిపోతుంది.






కొత్తవారిని ప్రోత్సహించాలి

– మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

''తెలుగు సినిమా పరిశ్రమకు కొత్త తరం అవసరం చాలా ఉంది. కొత్తవారు చేస్తున్న ఈ 'అష్టదిగ్బంధనం' సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తవారు చేస్తున్న ప్రయత్నాన్ని ప్రోత్సహించినప్పుడే మరిన్ని కొత్త సినిమాలు వస్తాయి'' అని తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సూర్య భరత్ చంద్ర, ఇషికా ముఖ్య తారలుగా బాబా పీఆర్ దర్శకత్వంలో మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మిస్తున్న చిత్రం 'అష్టదిగ్బంధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ విడుదల చేశారు. మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – ''ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచనున్నాం. ఒక వినూత్న కథాంశంతో బాబా పీఆర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం షూటింగ్ పూర్తయింది'' అన్నారు. ''హైదరాబాద్ నేపథ్యంలో సాగే హై వోల్టేజ్ యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ ఇది'' అని బాబా పీఆర్ అన్నారు. ''నటనకు అవకాశం ఉన్న పాత్ర చేస్తున్నాను'' అన్నారు సూర్య భరత్ చంద్ర. ''తెలుగులో నాకు ఇది మూడో సినిమా'' అన్నారు ఇషికా.

సంగీత దర్శకుడు చాంద్ బాషా మృతి



నృత్యదర్శకురాలు సుచిత్ర తండ్రి, గేయ రచయిత చంద్రబోస్ మామ, సంగీత దర్శకుడు చాంద్ బాషా (92) మృతి చెందారు. హైదరాబాద్ మణికొండలోని ఆయన స్వగృహంలో శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. చాంద్ బాషా దక్షిణాదిలో పలు సినిమాలకు సంగీత దర్శకునిగా చేశారు. తెలుగులో 'ఖడ్గ తిక్కన, బంగారు సంకెళ్లు, స్నేహమేరా జీవితం, మానవుడే దేవుడు', కన్నడంలో 'అమర భారతి, చేడిన కిడికి' వంటి పలు చిత్రాలకు స్వరాలందించారాయన. చాంద్ బాషాకి ముగ్గురు అమ్మాయిలు, ఒక కొడుకు ఉన్నారు. వారిలో సుచిత్ర కొరియోగ్రాఫర్‌గా, డైరెక్టర్‌గా (2004లో 'పల్లకిలో పెళ్లికూతురు' సినిమా తెరకెక్కించారు) సుపరిచితమే. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో శనివారం ఉదయం చాంద్ బాషా అంత్యక్రియలు జరిగాయి. కాగా ఆయన మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.